ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com








సంపుటి-1 | సంచిక - 135 | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati


## నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ.462.58కోట్లు



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

గత నాలుగేళ్లుగా అంటే 2021-2025ల మధ్య కాలంలో ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల కోసం అక్షరాలా రూ. 462.58కోట్లు ఖర్చు చేసింది. 2021-2025 మధ్య ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శించారు. వీటిలో అత్యధికంగా ఖర్చు చేసింది అమెరికా పర్యటనలకే. మొత్తం వ్యయంలో 16శాతం (74.4కోట్లు) నాలుగుసార్లు అమెరికా సందర్శనలకు ఖర్చు చేశారు. వ్యయం పరంగా జపాన్, ఫ్రాన్స్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్, ఫ్రాన్స్‌ల కోసం మొత్తం వ్యయంలో సుమారు (మిగతా 2లో)

## రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి..దూబె



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆయన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ నిషికాంత్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని దూబే కోరారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాహుల్ సోరస్ (మిగతా 2లో)

## పాస్‌పోర్టు దరఖాస్తు

## చాలా సులభం

- ఆన్‌లైన్ ప్రక్రియకు ప్రాధాన్యం
- పోలీస్ వెరిఫికేషన్ వేగవంతం
- మైనర్లకు సులభ నిబంధనలు
- గ్రామీణ ప్రాంతాల్లో కొత్త కేంద్రాలు



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

భారత ప్రభుత్వం పాస్‌పోర్ట్ సేవలను మరింత సులభతరం చేసేందుకు కీలక మార్పులు తీసుకొచ్చింది. ఈ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 15, 2026 నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసే ప్రక్రియ చాలా మందికి కాస్త క్లిష్టంగా, సమయం తీసుకునేదిగా అనిపిస్తోందని భావించిన ప్రభుత్వం, ఆ ఇబ్బందులను తగ్గించే ఉద్దేశంతోనే ఈ సంస్కరణలను అమలు చేస్తోంది. ఇకపై పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా, సులభంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టింది. ముందుగా పత్రాల విషయంలో పెద్ద మార్పు తీసుకొచ్చారు. ఇకపై ఎక్కువ కాగితాలు తీసుకెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఆధార్ వంటి ప్రభుత్వ గుర్తింపు పత్రాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. అవసరమైన డాక్యుమెంట్ల జాబితాను కూడా తగ్గించారు. దరఖాస్తు ప్రక్రియలో ఎక్కువ భాగం ఆన్‌లైన్ ద్వారానే పూర్తి చేయవచ్చు. అయితే పత్రాలు తప్పుగా లేదా పూర్తిగా (మిగతా 2లో)

## భూకేటాయింపులపై శాసనమండలిలో రచ్చ



- పెట్టుబడులు రాకుండా వైకాపా కుట్రలు..
- రియల్ ఎస్టేట్ సంస్థలకు భూ కేటాయింపులు అబద్ధం..
- క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున కేటాయింపు..
- క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే భూములు ఇస్తున్నాం ..
- విపక్ష సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టిన మంత్రి లోకేశ్...

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదని వైకాపా కుట్రలు చేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. కంపెనీల పేరిట రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పనంగా భూములను కట్టబెట్టారంటూ వైకాపా సభ్యులు చేసిన ఆరోపణలను మంత్రి లోకేశ్ తిప్పికొట్టారు. క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున భూములు కేటాయించామని.. ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే సహించబోమని లోకేశ్ చెప్పారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే 18 నెలల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు రానుందని.. దీనికి భూములు కేటాయించామని మంత్రి లోకేశ్ అన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు ఇవ్వడం తప్పా? అని నిలదీశారు. వైకాపా పాలనలో విశాఖకు కనీసం ఒక్క కంపెనీ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మండలిలో భూ కేటాయింపులపై వాడివేడి చర్చ నడుస్తోంది. కంపెనీలకు 99 పైసలకు ఎకరం భూములిచ్చారనే అంశంపై వాగ్వాదం నడిచింది. భూములిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని గతంలోనే ఛాలెంజ్ చేశానని, వాళ్లు ఆధారాలు తీసుకురాలేకపోయారని మంత్రి లోకేష్ అన్నారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే భూములు ఇస్తున్నాం అని లోకేష్ స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఎలా ఇస్తారు? అని శాసనమండలి విపక్షనేత బొత్స మిగతా 2లో

## రాష్ట్రంలో కూటమి పాలన

## స్కాంల మయం



- అసెంబ్లీ వ్యూహంపై దిశా నిర్దేశం..
- విశాఖ భూముల వ్యవహారంపై మండలిలో పోరాటానికి పిలుపు..
- ప్రతిపక్షాన్ని అణచివేస్తున్న ప్రభుత్వం..
- మండలిలో ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా నిలదీయండి..
- తాడేపల్లిలో వైయస్సార్సీపీ శాసనసభాపక్ష భేటీలో మాజీ సిఎం జగన్..

**తాడేపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం లో ఆ పార్టీ శాసనసభాపక్ష సమావేశం ఉద్విగ్న వాతావరణంలో జరిగింది. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరైన ఈ భేటీలో అసెంబ్లీ సమావేశాల సమయంలో అనుసరించాల్సిన వ్యూహంపై సవివరంగా చర్చించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సభ్యులకు దిశానిర్దేశం చేస్తూ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా తమ పార్టీని గుర్తించకుండా ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, శాసనసభలో తమ గొంతు వినిపించకుండా అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. శాసనమండలిలో తమకు ఉన్న సంఖ్యాబలం ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావించేందుకు ఉపయోగించుకోవాలని జగన్ సూచించారు. ప్రజల తరఫున ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నించాల్సిన (మిగతా 2లో)

## ట్రిపుల్ ఐటీ ఇవ్వండి

- పుట్టపర్తిలో కొత్తగా ట్రిపుల్ ఐటీ ఇవ్వాలని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర..
- రాయలసీమ విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలని సూచన..
- సిఎంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్న లోకేష్




**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

పుట్టపర్తి నియోజకవర్గంలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఇవాళ అసెంబ్లీలో మార్మోగింది. ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు ట్రిపుల్ ఐటీలు ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాంతానికి (మిగతా 2లో)

## అంబటికి రిమాండ్

- లడ్డూనెయ్యి నుంచి ఊరట పొందగానే తెరపైకి కొత్త కేసు..
- పిపిపి విధానంపై నిరసన కేసులో బెయిల్ అనంతరం మళ్లీ అరెస్టు..
- సత్తెనపల్లి లక్కీడ్రా కేసు ఆధారంగా చర్యలు..
- అంబటికి 14 రోజుల రిమాండ్ విధింపు..



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు వరుసగా షాకులు తప్పడం లేదు. లడ్డూ కల్తీ నెయ్యి వివాదంలో సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ రాష్ట్రవ్యాప్తంగా నమోదైన 36 కేసుల విషయంలో ఆయన హైకోర్టును ఆశ్రయించి ఊరట పొందిన సంగతి తెలిసిందే. ఆ కేసుల్లో (మిగతా 2లో)

## పార్టీ బలోపేతం లక్ష్యం

- లోకేష్ సిఎం లక్ష్యంతో వ్యూహాత్మక అడుగులు..
- ఎమ్మెల్యేలు, కుటుంబ సభ్యులతో ప్రత్యక్ష భేటీలు..
- నియోజకవర్గ సమస్యలపై నేరుగా చర్చలు..
- అంతర్గత అసంతృప్తులకు చెక్‌పెట్టే ప్రయత్నం..
- భవిష్యత్ నాయకత్వానికి మద్దతు కూడగట్టే యత్నం..



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

ఏపీ మంత్రి నారా లోకేష్ రాజకీయంగా కీలక అడుగులు వేస్తున్నారనే చర్చలు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నాయి. భవిష్యత్తులో ముఖ్యమంత్రి పదవిని లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటినుంచే వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం (మిగతా 2లో)

## మద్యం స్కాం సూత్రధారి రాజ్ కేసి రెడ్డి

- రెగ్యులర్ బెయిల్ పిటీషన్ విచారణకు నిరాకరణ..
- హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోమని స్పష్టం..
- రూ 750 కోట్లు మళ్లించిన షెల్ కంపెనీలతో సంబాధాలు ఉన్నట్లు నిర్ధారణ..



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 5 :**

ఏపీ మద్యం స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో మద్యం కంపెనీల నుంచి ముడుపులు తీసుకోవడం ద్వారా సుమారు రూ.4 వేల కోట్ల మేర కుంభకోణం జరిగిందన్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ద్వారా దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసులో సీఐడీ సిట్ ఏ1 నిందితుడిగా చేర్చిన రాజ్ కెసిరెడ్డి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.అయితే ఆయన పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసులో మొత్తం వ్యవహారానికి సూత్రధారి రాజ్ కెసిరెడ్డేనని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఇప్పటికే రూ.750 కోట్లు మళ్లించిన షెల్ కంపెనీలతో రాజ్ కెసిరెడ్డికి సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని (మిగతా 2లో)

## చంద్రబాబు లోకేష్‌ను కలసిన బండ్ల



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

సినీ నిర్మాత బండ్ల గణేశ్ గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తాను మొక్కుకున్న మొక్కును ఇటీవల తిరుమలకు పాదయాత్రగా వెళ్లి చెల్లించుకున్న నేపథ్యంలో, ఈ భేటీ జరిగింది. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును కలిసిన బండ్ల గణేశ్, ఆయనకు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టు చేసి జైలుకు పంపినప్పుడు బండ్ల గణేశ్ ఒక సంకల్పం తీసుకున్నారు. చంద్రబాబు జైలు నుంచి విడుదలై, తిరిగి ముఖ్యమంత్రి అయితే తిరుమలకు నడిచి వస్తానని మొక్కుకున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించి, చంద్రబాబు (మిగతా 2లో)

## మండలిలో మాటల యుద్ధం

- తల్లికి వందనంఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదన్న బొత్స..
- ఫీజు రియంబర్స్‌మెంటులో ఎంత ఇచ్చారని నిలదీత..
- ప్రభుత్వంపై బురదజల్లి.. ప్రజలను తప్పదోవ పట్టించవద్దు..
- బొత్స వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి పార్థసారథి..



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**

తల్లికి వందనంపై శాసన మండలిలో మాటల యుద్ధం నడిచింది. శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంత్రి పార్థసారథి - వైకాపా నేత బొత్స సత్యనారాయణ మధ్య వాడీవేడి చర్చ జరిగింది. పరస్పరం సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. తల్లికి వందనం కింద ప్రభుత్వం ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదని బొత్స అన్నారు. 15 శాతం మందికి తల్లికివందనం కింద కేవలం రూ. 7-8 వేలే చెల్లించారని చెప్పారు. ఏ నియోజకవర్గంలోనూ తల్లికి వందనం కింద పూర్తి డబ్బు చెల్లించలేదని బొత్స పేర్కొన్నారు. సభను తాను తప్పుదోవ పట్టించినట్లు రుజువు చేస్తే క్షమాపణ చెబుతానని చెప్పారు. మండలిలో గవర్నర్ ప్రసంగంపై టీడీపీ.. ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. తీర్మానంపై చర్చలో వైఎస్సార్‌సీపీ సభ్యులు సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక మంత్రి పార్థసారథి ఎదురుదాడికి దిగారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు మొత్తం ఇచ్చారా? అంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ నిలదీశారు. 80 శాతం మందికి పైగా విద్యార్థులకు ఏడు నుంచి ఎనిమిది వేల రూపాయల మాత్రమే ఇచ్చారని..(మిగతా 2లో)

## మండలిలో మాటల యుద్ధం

(మొదటి పేజి (తరువాయి))

రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నానని తెలిపారు. 'నేను మాట్లాడిన మాటలు తప్పైతే రికార్డుల నుంచి తొలగించండి. నేను చెప్పింది వాస్తవమైతే మీ అధికారులతో విచారణ చేయించండి. తప్పు నాదైతే సభకు క్షమాపణ చెప్పడానికి నేను సిద్ధం' అంటూ బొత్స సవాల్ విసిరారు. తాను 15 ఏళ్ళు మంత్రిగా పనిచేశానని.. మీరు మాకు సభా సాంప్రదాయాలు నేర్పించాల్సిన అవసరం లేదని బొత్స పేర్కొన్నారు. విపక్ష నేత బొత్స చేసిన ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాము సిద్ధమని మంత్రి పార్థసారథి వెల్లడించారు. 48 లక్షల మందికి 'అన్నదాత సుఖీభవ' ఇవ్వలేదని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఒక్క రైతుకు కూడా రూ. 20 వేలు ఇవ్వలేదని వైకాపా సభ్యులు చెప్పడం సరికాదన్నారు. మైక్ ఉంది కదా అని ప్రభుత్వంపై బురదజల్లి.. ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని మంత్రి సూచించారు. చర్చ అనంతరం శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది. సభ అనంతరం బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. ప్రశ్నోత్తరాల్లో రెండు అంశాల పై చర్చ నడిచిందన్నారు. భూములను 99 పైసలకే ఇవ్వడం పై ప్రశ్నించామని.. కానీ ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాలేదని తెలిపారు. వైఎస్సార్ హయాంలోనే విశాఖలో ఐటీని అభివృద్ధి చేశాం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 99 పైసలకే భూములిస్తోంటోంది.. ఎందుకు కంపెనీలకు లాలూచీ పడి భూములివ్వాలంటూ బొత్స ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే అదానీ డేటా సెంటర్ వచ్చింది. సీఎం కుటుంబ సభ్యులు 5 వేల కోట్ల భూములను కబ్జా చేశారు. 5 వేల కోట్లు కాదు వెయ్యి కోట్ల భూములే తమ వద్ద ఉన్నాయని గీతం సంస్థ చెబుతోంది. వేల కోట్ల భూములు కబ్జా చేయడమేంటి?. పెన్షన్లపై ప్రశ్నిస్తే ప్రభుత్వం వద్ద నుంచి సమాధానం లేదు. గవర్నర్ ప్రసంగంపై అధికారపార్టీ సభ్యులు డబ్బాలు కొట్టారు. ప్రతి ఒక్కరికీ 15 వేలు తల్లికి వందనం ఇస్తామన్నారు. తల్లికి వందనం అందరికీ ఇవ్వడం అని ప్రశ్నిస్తే సమాధానం లేదు.తల్లికివందనం డబ్బులో పూర్తిగా తల్లుల ఖాతాల్లో జమ కాలేదు. చాలామంది ఖాతాల్లో ఏడెనిమిది వేలే జమ అయ్యాయి. మేం చెప్పిన విషయాలు అవాస్తవమని నిరూపిస్తే మా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని చెప్పా. మేం వేసిన ప్రశ్నకు అడ్డగోలుగా మంత్రి సమాధానం చెబుతున్నారు. 15 ఏళ్ళు నేను కూడా మంత్రిగా చేశా. మేం బాధ్యతారాహిత్యంగా వివరాలు లేకుండా ఏ విషయాన్ని ప్రశ్నించం. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి. మాకు చేతనైతే మా అధికారులతో ఎంక్వైరీ చేయించండి. మేం చెప్పింది అసత్యమని నిరూపించండి. ఈ సమావేశాలు ముగిసేలోపు తల్లికి వందనం బకాయిలను పూర్తిగా చెల్లించాలి. ప్రతిపక్షం చెప్పిన విషయాలను కనీసం పరిగణలోకి తీసుకోవడం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చాలా బాధ కలిగిస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక కొత్తగా ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదు. గత వైస్సార్సీపీలో ఏడాదికి రెండు సార్లు కొత్త పెన్షన్లు ఇచ్చాం. కానీ ఈ ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పార్టీ బలోపేతం లక్ష్యం

(మొదటి పేజి (తరువాయి))

చేసుకోవడం, ఎమ్మెల్యేల మద్దతును సమీకరించడం దిశగా ఆయన ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రతిరోజు ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యక్ష భేటీలు నిర్వహించాలని లోకేష్ నిర్ణయించుకున్నారు. ఈ సమావేశాల ద్వారా ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి అంశాలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలు తమ సమస్యలను నేరుగా మంత్రితో పంచుకునే వేదిక కలగడం వల్ల ప్రభుత్వం–పార్టీ మధ్య సమన్వయం మరింత బలపడుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ కార్యక్రమం కేవలం పరిపాలనా అంశాలకే పరిమితం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యం పెంచుకోవడం ద్వారా పార్టీలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలన్న లక్ష్యం కూడా ఇందులో ఉందని విశ్లేషణలు వెలువడుతున్నాయి. భవిష్యత్తులో పార్టీ పగ్గాలు చేపట్టే ప్రక్రియలో ఎటువంటి వ్యతిరేకత లేకుండా అందరి మద్దతు కూడగట్టాలన్నదే ఈ భేటీల అసలు ఉద్దేశమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలో ఎక్కడైనా అసంతృప్తి తలెత్తకుండా ముందుగానే సమన్వయం చేసుకోవడం, నాయకత్వంపై విశ్వాసం పెంచడం, అంతర్గత విభేదాలకు చెక్ పెట్టడం వంటి లక్ష్యాలతోనే ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలుస్తోంది. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వం పనితీరుపై సానుకూల సందేశం ఇవ్వాలన్నదీ లోకేష్ వ్యూహంలో భాగమని చెబుతున్నారు. మొత్తానికి నారా లోకేష్ చేపట్టిన ఈ ప్రత్యక్ష భేటీల కార్యక్రమం పార్టీ అంతర్గత రాజకీయాల్లోనూ, భవిష్యత్తు నాయకత్వ సమీకరణల్లోనూ కీలక ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. సీఎం పీఠంపై కన్నేసిన లోకేష్, అందరి మద్దతుతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్నారనే అభిప్రాయం స్పష్టమవుతోంది.

## శాసన మండలిలో రచ్చ

(మొదటి పేజి (తరువాయి))

సత్యనారాయణ ప్రశ్నించారు. రహేజా రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని మంత్రి అచ్చెన్నాయుడు బదులిచ్చారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విశాఖను ఐటీ క్యాపిటల్‌గా చేయాలని ప్లాన్ ప్రకారం ముందుకు వెళుతున్నాం. ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. ఐటీ రంగంలో ఐదు కంపెనీలలో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం. దేశంలో నే 23.5శాతం పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి' అని అన్నారు. శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. 'వైజాగ్‌లో 2006లోనే ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేశాం. 2019 వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక అదానీ డేటా సెంటర్ వచ్చింది. వైజాగ్‌లో చంద్రబాబు కుటుంబ సభ్యులకు ఐదు వేల కోట్ల భూములు ఇస్తున్నారు. గీతంకి భూములు కేటాయింపుపై వాక్ ఔట్ చేస్తున్నాం' అని అన్నారు. భూ కేటాయింపుల ప్రశ్నకు ప్రభుత్వ సమాధానానికి నిరసనగా ఆ ప్రశ్న నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. శాసనమండలిలో 99 పైసలుకు పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు ప్రభుత్వానికి ప్రశ్న వేయగా.. ఐదు కంపెనీలకు 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. 'గత 20 నెలల్లో ఏయే కంపెనీలకు 99 పైసలకే భూములు ఇచ్చారు. ఎవరికి ఎన్ని ఎకరాలు ఎంత ధరకు ఇచ్చారో చెప్పలేదు. గతేడాది ప్రారంభమైన కంపెనీలకు కూడా 99 పైసలుకే భూములిచ్చారు. విజయవాడలో రూ.156 కోట్ల పెట్టుబడులకు రూ.600 కోట్ల విలువైన భూములిచ్చారు. అమరావతికి టెండర్లు పిలిచారు. లూలు సంస్థకు ఎందుకు టెండర్లు పిలవలేదు. రూ.3 వేల కోట్ల విలులైన భూమిని రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలుకే లీజుకు ఇచ్చారు. రియల్ ఎస్టేట్ సంస్థలు స్థలాలు కొనుక్కోలేవా. 5 వేల కోట్ల విలువైన భూములను విశాఖలోని ఓ విద్యాసంస్థ తమ ఆధీనంలో ఉంచుకుంది. ఆ సంస్థ కేవలం తాము వెయ్యి కోట్ల విలువైన భూమినే ఆక్రమించామని చెప్తోంది. వెయ్యి కోట్ల విలువైతే భూములను ఆక్రమించొచ్చా?' అని ఎమ్మెల్సీ మాధవరావు అడిగారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'ఎంవోయూలన్నీ క్లారిటీగా ఉన్నాయి. 99 పైసలుకి 5 కంపెనీలకు మాత్రమే భూములు కేటాయించాం. కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్స్ అండ్ ఇంటర్నేషనల్ కు 99 పైసలుకే భూములిచ్చాం. హైదరాబాద్లో రహేజా మైండ్ స్పేస్లో లక్ష మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. రహేజా గ్లోబల్ బిల్డ్ కాపబులిటీ సెంటర్లు నిర్మిస్తుంది. మేం భూములిచ్చిన ప్రతీ కంపెనీ క్రెడిబులిటీ ఉన్నవే. రహేజా వాళ్ళు లక్ష ఎకరాల్లో నిర్మాణాలు చేసి సాఫ్ట్వేర్ కంపెనీలకు అద్దెలకు ఇస్తారు. మేము పారదర్శకంగానే వాళ్లకు భూములు ఇస్తున్నాం. దానివల్ల వాళ్లు చేసిన నిర్మాణాల్లో పెద్ద ఎంఎన్సీ కంపెనీలకు ఇచ్చాం తప్ప అయానా.. గయానా కంపెనీలకు ఇవ్వలేదు' అని బదులిచ్చారు.

## చంద్రబాబు లోకేష్‌ను కలసిన బండ్ల



(మొదటి పేజి (తరువాయి))

నాలుగోసారి సీఎం కావడంతో తన మొక్కు తీర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో 'సంకల్ప యాత్ర' పేరుతో జనవరి 19న షాద్‌నగర్‌లోని తన ఇంటి నుంచి పాదయాత్ర ప్రారంభించారు. మొత్తం 23 రోజుల పాటు 535 కిలోమీటర్లు నడిచి, ఫిబ్రవరి 10న తిరుమల చేరుకున్నారు. రెండు రోజుల క్రితం శ్రీవారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం నేడు సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ ను ఆయన ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. పాదయాత్ర సాగిన తీరును, దారిపొడవునా పార్టీ కార్యకర్తలు తనకు అండగా నిలిచి ప్రోత్సహించారని బండ్ల గణేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ గురువారం రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఉండవల్లిలోని లోకేశ్ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా, ఇటీవల తాను పూర్తి చేసిన 'సంకల్ప పాదయాత్ర' గురించి మంత్రికి బండ్ల గణేశ్ వివరంగా తెలిపారు. షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు 535 కిలోమీటర్ల పాటు 23 రోజుల పాటు సాగిన తన పాదయాత్ర అనుభవాలను, దాని వెనుక ఉన్న ఉద్దేశాన్ని లోకేశ్‌తో పంచుకున్నారు. అనంతరం, శ్రీవారి దర్శనం తర్వాత స్వీకరించిన తీర్థ ప్రసాదాన్ని లోకేశ్‌కు అందజేశారు. ఇరువురు నేతలు పలు అంశాలపై హృద్యంగా మాట్లాడుకున్నట్టు తెలిసింది. అంతకుముందు బండ్ల గణేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కలిశారు. ఏపీ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది. చంద్రబాబు జైలు నుంచి విడుదల కావాలని తాను మొక్కుకున్న మొక్కును తీర్చుకోవడానికే ఈ పాదయాత్ర చేపట్టానని బండ్ల గణేశ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఆయన్ను ఆత్మీయంగా పలకరించి, పాదయాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు. బండ్ల గణేశ్ అందించిన తిరుమల ప్రసాదాన్ని స్వీకరించారు.

## రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

(మొదటి పేజి (తరువాయి))

సంస్థతో చేతులు కలిపి దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ ఈరోజు లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను ప్రతిపాదించిన తీర్మానంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనను జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అభ్యర్థించాను' అని అన్నారు. కాగా, నిన్న రాహుల్‌గాంధీ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయిందని, భరతమాతను అమ్మేశారని వ్యాఖ్యానించారు. మరుసటి రోజే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానంపై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్‌గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ గాంధీ దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను ఈరోజు లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. ఈ విషయాన్ని చర్చించాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నా' అంటూ దూబే అన్నారు. అమెరికా–భారత్ ట్రేడ్ డీల్ గురించి రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో తీవ్ర ఆరోపణలు చేశార. ఈ ఒప్పందం ద్వారా భారత ప్రయోజనాలను పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ ట్రేడ్ డీల్‌ను రాహుల్ గాంధీ 'పూర్తి లొంగుబాటు'గా అభివర్ణించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారని, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారని ఆరోపించారు.

## కూటమి పాలన స్కాంల మయం

(మొదటి పేజి (తరువాయి))

బాధ్యత ప్రతిపక్షంపై ఉందన్నారు. అసెంబ్లీలో మాట్లాడే అవకాశాలు నిరాకరించినా మండలిలో గట్టిగా నిలదీయాలని, ప్రతి అంశాన్ని ఆధారాలతో ప్రజల ముందుకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి ఆరోపణలు, ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ జరగేలా వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని సూచించారు. లడ్డూ ప్రసాదం వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టారని జగన్ విమర్శించారు. వైఎస్సార్సీపీపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం జరుగుతోందని, ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది చంద్రబాబేనని అన్నారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా, తిరస్కరించిన నెయ్యి మళ్లీ టీటీడీలోకి రావడం వంటి విషయాలు చంద్రబాబు హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. సీబీఐ సిట్ ఛార్జిషీటులో వచ్చిన అంశాలపై సమాధానం చెప్పాల్సింది కూడా ఆయనేనని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనంతా స్కామ్లు మయమైందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. విశాఖలో రూ.5 వేల కోట్ల విలువైన భూములను తన బంధువుకు కట్టబెట్టారంటూ చంద్రబాబుపై ఆరోపణలు గుప్పించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇలా వ్యవహరించలేదని, ఇది అత్యంత తీవ్రమైన విషయం అని వ్యాఖ్యానించారు. ఈ అంశాలను మండలిలో సమగ్రంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ సభ్యులకు సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని, రైతులు, నిరుద్యోగులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభల్లో ప్రస్తావించాలని జగన్ పిలుపునిచ్చారు. ధరల పెరుగుదల, సంక్షేమ పథకాల అమలు, పరిపాలనా వైఫల్యాలపై గట్టిగా మాట్లాడాలని సూచించారు. ప్రజల ఆశలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ విషయాన్ని ప్రతి వేదికలో ఎత్తిచూపాలని అన్నారు. సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వంపై వ్యూహాత్మకంగా దాడి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగాలని, పార్టీ శక్తిని సమగ్రంగా వినియోగించాలని నిర్ణయించారు. రానున్న అసెంబ్లీ, మండలి సమావేశాల్లో వైఎస్సార్సీపీ దూకుడుగా వ్యవహరించనుందన్న సంకేతాలు ఈ భేటీతో స్పష్టమయ్యాయి.

## ట్రిపుల్ ఐటీ ఇవ్వండి

(మొదటి పేజి (తరువాయి))


ప్రత్యేకంగా మరో సంస్థ అవసరమని ఆమె పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాంతం విద్యా పరంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని ఆమె వివరించారు. విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్య కోసం ఇతర జిల్లాలకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఇది గ్రామీణ మరియు మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెంచుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ స్థాపిస్తే స్థానిక విద్యార్థులకు మాత్రమే కాకుండా పరిసర జిల్లాల వారికి కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రాయలసీమలో విద్యా సంస్థల విస్తరణ అవసరమని, సమతుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని ఆమె సూచించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాల వారీగా విద్యార్థులు తమ ప్రాంతంలోనే ట్రిపుల్ ఐటీ విద్యను పూర్తిచేసే విధంగా ప్రభుత్వ ఆలోచన ఉందని వెల్లడించారు. ప్రస్తుతం తాత్కాలిక ఏర్పాట్ల కారణంగా కొన్ని క్యాంపస్‌ల్లో విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తోందని ఆయన చెప్పారు. అలాగే రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీలకు శాశ్వత సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. నూజివీడు క్యాంపస్‌లో శాశ్వత భవనాల నిర్మాణానికి సుమారు రూ.60 కోట్లు, అరకు వ్యాలీకి రూ.40 కోట్లు అవసరమని చెప్పారు. ఒంగోలు క్యాంపస్‌కు రెండు విడతల్లో కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్‌కు రూ.300 కోట్లు అవసరమని వివరించారు. ఈ నిధుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాస్కీ పథకం కింద వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.
పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ స్థాపన జరిగితే స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల వసతి, ఉపాధ్యాయుల నియామకం, అనుబంధ సేవల ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి లేవనెత్తిన ఈ డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో పుట్టపర్తి ప్రజల్లో ఆశావహ వాతావరణం నెలకొంది. త్వరలోనే ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా..

### ఇప్పుడు అదే సంస్థ రూ 658కి సరఫరా..

### ధరల వ్యత్యాసం, నాణ్యతపై సిఎం సమాధానం చెప్పాలి

### సిఎం చంద్రబాబును ప్రశ్నించిన వైసీపీ నేత భూమన




**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 13:**

తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యి ధర, నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. గతంలో 2014–19 మధ్య చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్ తయారీ యూనిట్ అయిన ఇందాపూర్ ఫుడ్స్ అండ్ డెయిరీ ప్రొడక్ట్స్.. టీటీడీకి కేజీ నెయ్యిని రూ. 278 నుంచి రూ. 306 ధరలకే సరఫరా చేసిందని భూమన గుర్తుచేశారు. రూ. 300 లోపు నాణ్యమైన నెయ్యి ఎలా వస్తుందని ఇప్పుడు ప్రశ్నిస్తున్న చంద్రబాబు, ఆనాడు సరఫరా చేసిన నెయ్యి నాణ్యతపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశ్చర్యకరంగా, ఎన్డీయే అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే యూనిట్ సరఫరాదారుగా వచ్చి, ఇప్పుడు కేజీ నెయ్యిని ఏకంగా రూ. 658కి సరఫరా చేస్తోందని భూమన ఆరోపించారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత హెరిటేజ్ తయారీ యూనిట్, కర్ణాటకకు చెందిన మరో సంస్థతో కలిసి టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తోందని తెలిపారు. గతంలో రూ. 278కి సరఫరా చేసినప్పుడు నాణ్యమైనదిగా భావించి, ఇప్పుడు ధరను రూ. 658కి ఎలా పెంచారని.. దీని వెనుక ఏదైనా వ్యాపార ఒప్పందం ఉందా అని సీఎం సమాధానం చెప్పాలని భూమన నిలదీశారు. గతంలో చంద్రబాబు హయాంలో ఈ రెండు యూనిట్లు 40 లక్షల కేజీలకు పైగా నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని, దీనిపై ఆయన వివరణ ఇవ్వాలని భూమన డిమాండ్ చేశారు.

## నాలుగేళ్లలో మోడీ విదేశీ ఖర్చు

(మొదటి పేజి (తరువాయి))

9శాతం ఖర్చు చేశారు. 2025లో ఫ్రాన్స్ సందర్శన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలవనుంది. ప్రధాని మోడీ ఒక్కరే వెళ్లిన ఈ పర్యటన కోసం సుమారు 25.5కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ.22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ.19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు. దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఈ పర్యటనలు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నప్పటికీ.. దేశంలో ఓ వైపు ఇప్పటికీ ఆహారం, వసతి కోసం ఇబ్బందిపడుతుండటం గమనార్హం. ఈ సందర్శనల కోసం వినియోగించే ప్రభుత్వ వ్యయాన్ని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికోసం ఖర్చు చేయాలని పలువురు మేథావులు, నిపుణులు పేర్కొంటున్నారు. విదేశీ ప్రయాణాల కోసం అత్యధిక వ్యయంపై ప్రతిపక్షాలు గతంలో ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే.

## అంబటికి రిమాండ్

(మొదటి పేజి (తరువాయి))

ఉపశమనం లభించడంతో జైలు నుంచి విడుదల అవుతారని భావించిన సమయంలో మరో కేసు ఆయనకు అడ్డుగా నిలిచింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా నమోదైన కేసును పోలీసులు తిరిగి తెరపైకి తెచ్చి ఇటీవల కోర్టులో ప్రవేశపెట్టారు. ఆ కేసులో కూడా అంబటి రాంబాబుకు బెయిల్ లభించింది. దీంతో ఆయన విడుదల ప్రక్రియ పూర్తవుతుందని అనుకున్న వేళ, సత్తెనపల్లిలో 2023 సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన లక్కీడ్రా వ్యవహారం మళ్లీ చర్చకు వచ్చింది. ఆ లక్కీడ్రా పేరుతో ప్రజలను మోసం చేశారంటూ జనసేన నాయకులు అప్పట్లో ఫిర్యాదు చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆ ఫిర్యాదుపై పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వచ్చాయి. అనంతరం జనసేన నేతలు కోర్టును ఆశ్రయించగా, కేసు నమోదు చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. దాంతో పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ తదుపరి చర్యలు చేపట్టలేదని చెబుతున్నారు.
ప్రస్తుతం మిగతా కేసుల్లో బెయిల్ లభించి విడుదలకు సిద్ధమవుతున్న సమయంలో ఈ లక్కీడ్రా కేసును పోలీసులు హఠాత్తుగా తెరపైకి తెచ్చారు. గుంటూరు కోర్టులో అంబటి రాంబాబును హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు 14 రోజుల రిమాండ్‌కు పంపారు. దీంతో ఆయన జైలు విడుదల ప్రక్రియ మరోసారి నిలిచిపోయింది.
మిగతా కేసుల్లో విముక్తి లభించినప్పటికీ వరుసగా కొత్త కేసులు ఎదురవుతుండటంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. విడుదల అవుతారని భావించిన ప్రతిసారీ మరో కేసు ముందుకు రావడం అంబటి రాంబాబుకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. వరుస పరిణామాల మధ్య ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడి పెంచుతోంది.

## సూత్రధారి రాజ్ కేసి రెడ్డి

(మొదటి పేజి (తరువాయి))

కోర్టు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. గతేడాది ఈ కేసులో అరెస్టైన రాజ్ కెసిరెడ్డి తొమ్మిది నెలలుగా జైలులో ఉన్నారు. మధ్యంతర బెయిల్ లభించినప్పటికీ రెగ్యులర్ బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా అది తోసిపుచ్చబడింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునే అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో రాజ్ కెసిరెడ్డి తరఫు న్యాయవాది పిటిషన్ ఉపసంహరణకు అనుమతి కోరగా ధర్మాసనం అంగీకరించింది. ఈ పరిణామంతో మద్యం స్కాం కేసులో రాజ్ కెసిరెడ్డికి మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లైంది. సిట్ దర్యాప్తు కొనసాగుతున్న ఈ కేసులో ముందున్న పరిణామాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## పాస్‌పోర్టు దరఖాస్తు చాలా సులభం

(మొదటి పేజి (తరువాయి))

అప్‌లోడ్ చేయకపోతే దరఖాస్తు నేరుగా తిరస్కరించే అవకాశం ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కాబట్టి అప్లికేషన్ సమర్పించే ముందు వివరాలను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం.
పోలీస్ వెరిఫికేషన్ విషయంలో కూడా కీలక మార్పులు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ ప్రక్రియకు వారాల తరబడి సమయం పట్టేది. కొత్తగా డిజిటల్ సిస్టమ్ ద్వారా అధికారుల మధ్య సమాచార మార్పిడి వేగంగా జరుగుతుంది. దీంతో వెరిఫికేషన్ ప్రక్రియ రోజుల్లోనే పూర్తయ్యే అవకాశం ఉంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ముందుగా పాస్‌పోర్ట్ జారీ చేసి, తర్వాత వెరిఫికేషన్ పూర్తి చేసే విధానాన్ని కూడా అనుమతించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇంకా ఒక ముఖ్యమైన అంశం కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన పాస్‌పోర్ట్ సేవా పోర్టల్. ఫారం నింపడం నుంచి డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయడం, అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవడం, దరఖాస్తు స్థితి తెలుసుకోవడం వరకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. రియల్ టైమ్ మెసేజ్ అలర్ట్‌లు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీంతో మధ్యవర్తుల అవసరం లేకుండా, ఇంటి దగ్గర నుంచే ఎక్కువ భాగం పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుంది. పిల్లల పాస్‌పోర్ట్ విషయంలో కూడా ప్రభుత్వం సౌలభ్యం కల్పించింది. డిజిటల్ బర్త్ సర్టిఫికేట్, స్కూల్ ఐడీ, తల్లిదండ్రుల సింపుల్ కన్సెంట్ పత్రాలను సులభంగా అంగీకరించనున్నారు. దీంతో మైనర్ల దరఖాస్తుల్లో జాప్యం తగ్గే అవకాశం ఉంది. అదనంగా చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని పాస్‌పోర్ట్ కేంద్రాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. మొత్తంగా చూస్తే ఈ కొత్త మార్పుల లక్ష్యం పాస్‌పోర్ట్ సేవలను వేగవంతంగా, సురక్షితంగా, ప్రజలకు సులభంగా అందించడం. ఫిబ్రవరి 15 తర్వాత దరఖాస్తు చేసే వారు కొత్త నిబంధనలకు అనుగుణంగా పత్రాలు సిద్ధం చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది.

## హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి.. బాలినేని

### తిరుమల లడ్డూ వ్యవహారంపై పదేపదే మాట్లాడొద్దు

### అది అందరికీ మంచిది

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 13:**

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి అంశం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఏపీలో ఈ అంశంపై అధికార పక్షం, వైసీపీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ అంశంపై తాజాగా జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంగా చెప్పారని బాలినేని అన్నారు. ఆ అంశంపై పదేపదే మాట్లాడటం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని చెప్పారు. ఇంతటితో ఈ అంశాన్ని వదిలేయడం మంచిదని... ఎవరైనా తప్పు చేసి ఉంటే వారి సంగతి వేంకటేశ్వరస్వామి, సీబీఐ వాళ్లు చూసుకుంటారని అన్నారు. ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బాధ్యతలను ఎవరికి అప్పగించాలనేది తమ అధినేత పవన్ కల్యాణ్ చూసుకుంటారని చెప్పారు.



కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న సిపిఐ. ఏఐటీయూసీ నాయకులు

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిపిఐ, ఏఐటీయూసీ నిరసన

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు పెద్దవడుగూరు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులతో కలిసి మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్న లేబర్ కోడ్స్ ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగన్న, నారాయణ, రంగనాయకులు, సుధాకర్ గౌడ్, ఓం నారాయణ, నాగేంద్ర, వి. శ్రీనివాసరెడ్డి, సంజన్న తదితరులు పాల్గొన్నారు.



సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సిఐటియు, వివిధ ప్రజాసంఘాలు

## గుత్తిలో కార్మిక సంఘాల సమ్మె విజయవంతం

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం గుత్తిలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ మున్సిపాలిటీ ,వర్కర్స్, ఆశ, మెప్మా వ్యవసాయ కార్మిక సంఘం, సివిల్ సప్లై హమాలీలు, తదితర సంఘాలు పాల్గొన్నాయి .సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాల గురించి కార్మికులు సాధించుకున్న హక్కులు కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన. నాలుగు లేబర్ కోడ్స్, రద్దు చేయాలని పని గంటల విధానాన్ని తగ్గించాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్. చేయాలని. మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన వారి కుటుంబంలో. అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబంలో. వారి బిడ్డలకు ఉద్యోగం కల్పించాలని. అదనపు కార్మికులకు. పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేసి. ఉద్యోగ భద్రత కల్పించాలని. రెగ్యులర్ కార్మికులకు. బకాయి ఉన్న సరెండర్ లీవ్ వెంటనే చెల్లించాలని. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ మల్లికార్జున, రేణుకమ్మ, రామాంజనేయులు, సూరి, మురళి, రాజా, మహేష్, కళ్యాణి, పార్వతి, శోభ, వన్నూరమ్మ, రాజ్యలక్ష్మి, ఉరిమిలా, అశోక్, నవీన్ యాదవ్, చంద్ర, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరిస్తున్న గుత్తి నాయకులు

## బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డికి ఘనస్వాగతం

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డికి బుధవారం గుత్తిలో ఘన స్వాగతం లభించింది. అనంతపురం నుంచి కర్నూలు జిల్లాకు వెళ్తున్న ఆయనకు గుత్తి పట్టణానికి చెందిన అనంతపురం జిల్లా జై గౌడ అధ్యక్షుడు బండారు లక్ష్మణ్ గౌడ్ , పలువురు ఆయనకు మన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గుత్తి పట్టణంలో బీజేవైఎం కార్యక్రమాలు, భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలపై స్థానిక నాయకులు అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రిపోర్టర్ శ్రీనివాస బాబు తన స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బీజేవైఎం అధ్యక్షులు శివతేజేశ్వర్ రెడ్డి మరియు అనంతపురం జిల్లా జై గౌడ అధ్యక్షుడు బండారు లక్ష్మణ్ గౌడ్, రాయలసీమ కిసాన్ మోర్చా ఇంచార్జ్ తిమ్మారెడ్డి తదితరులు, పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలన స్పర్శపై అవగాహన

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
పెద్దపప్పూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలు, పాఠశాల విద్యార్థులకు గురువారం కుష్టువ్యాధి నిర్మూలన స్పర్శపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెద్దపప్పూరు వైద్యా అధికారి ప్రీతి. డిపిఎమ్ఓ రామచంద్ర మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, కనురెప్పలు రాలిపోవటం, కాళ్ళకు చెప్పులు జారిపోవటం, చేతులతో వస్తువులను గట్టిగా పట్టుకోలేకపోవటం కుష్టు వ్యాధి లక్షణాలు, కుష్టు వ్యాధి ఎలా సంక్రమిస్తుంది, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్యసేవలపై వివరించారు. అనంతరం గర్భవతులకు పరీక్షించారు. అనంతరం అనుమానం ఉన్న వారినిపరీక్షించి లెప్రెసి ఎంసిఆర్ చెప్పులు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రీతి, డిపిఎమ్ఓ రామచంద్ర, ఎంపిహెచ్ ఎస్ శర్మాస్ వలి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దపప్పూరులో కుష్టువ్యాధి అనుమానితులకు లెప్రసి ఎం సి ఆర్ చెప్పులు అందిస్తున్న వైద్య అధికారి డాక్టర్ ప్రీతి . డిపిఎమ్ఓ రామచంద్ర

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల తనిఖీ

### ఇంటింటి చెత్త సేకరణపై అవగాహన. డిప్యూటీ ఎంపీటీవో శశికళ..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
యాడికి మండల మండల కేంద్రంలోని చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని డిప్యూటీ ఎంపీటీవో శశికళ గురువారం తనిఖీ చేశారు. ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలకు అవగాహన కలిగించారు. పొడి చెత్త తడి చెత్త వేరుచేసి వాటిలో వాన పాములు వదిలి ఎరువులు తయారు చేసూ విధానం, రెండవసారి ఎరువులు తయారు



యాడికిలోని చెత్త నుండి సంపద తయారు కేంద్రంలో తయారుచేసిన ఎరువులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ



యాడికిలోని చెత్త నుండి సంపద తయారు కేంద్రంలో తయారుచేసిన ఎరువులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ

చేసిన వాటిని సంచులలో నింపి రైతులకు విక్రయించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో సిబ్బంది. హాజరు పట్టికలు. ఇంటి పన్ను, కుళాయి పన్నులు చెల్లించాలనిసూచించారు. అనంతరం రాయల చెరువు చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని, సచివాలయాన్ని తనిఖీ చేశారు. చెట్లు పెంచాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి చెత్త బయట వేయకుండా బుట్టల్లో వేయాలని, పంచాయతీ సిబ్బంది వస్తే బండిలో వేయాలని సూచించారు. కాల్వలను పరిశుభ్రంగా చేయాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళ ప్రజలకు సిబ్బందికి సూచించారు.

# సబ్ కా బీమా - సబ్ కి రక్షా 2025 చట్టం అమలు ఆపాలి

### బీమా రంగంలో 100 శాతం ఎఫ్.డి.ఐ చట్టం అమలు ఆపాలి లేబర్ కోడ్‌ల అమలు ఆపాలి ఎల్ఐసి ఉద్యోగుల నిరసన..

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎల్ఐసి కార్యాలయం వద్ద గురువారం సబ్ కా బీమా - సబ్ కి రక్షా 2025' చట్టం అమలు ఆపి దేశంలోకి విదేశీ భీమా కంపెనీల ప్రవేశాన్ని నిరోధించాలని ఈ చట్టాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించి బీమా రంగంతో సంబంధం ఉన్న వారితో ఈ చట్టం పరిణామాలను చర్చించాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. తాడిపత్రి ఎల్ఐసి బ్రాంచ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివకృష్ణ, నారాయణ స్వామి మాట్లాడుతూ ఎల్ఐసిలో నూతన నియామకలకు సంబంధించి యాజమాన్యం స్పష్టమైన హామీ ఇచ్చిందని, దాన్ని తక్షణమే నిలుపు కోవాలని అన్నారు. ఉద్యోగంలో చేరిన తేదీతో నిమిత్తం లేకుండా సిబ్బంది అందరికీ పాత పెన్షన్ విధానం వర్తింప జేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్బిఐ ఉద్యోగులకు అమలు చేసినట్టుగానే ఎల్ఐసి సిబ్బందికి పెన్షన్ అప్డేషన్ అమలు చేయాలన్నారు. లేబర్ కోడ్స్ ద్వారా ఉన్న హక్కుల హరించుకు పోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, దేశీయ ప్రభుత్వ భీమా రంగ వ్యతిరేక విధానాలను భవిష్యత్తులో కూడా తాము ప్రతిఘటిస్తూనే ఉంటామన్నారు. కడప, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లాలలోని ఎల్ఐసి బ్రాంచ్ ల పరిధిలో తమ సమ్మె సంపూర్ణంగా జయప్రదమైందని అన్నారు. ఈ సమ్మెకు వివిధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు, ఏజెంట్ లు చెన్నారెడ్డి, నాగేశ్వరరెడ్డి, చౌదరి, విద్యాసాగర్, రామసుబ్బారెడ్డి, రాము, సాంబశివరెడ్డి, వెంకట పృధ్వీ, సురేష్, వినోద్ కుమార్, భరత్, రమేష్ బాబు, నరసింహులు, లక్ష్మీదేవి, మాధురి, రమ, రంగయ్య పాల్గొన్నారు.



ఎల్ఐసి కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న ఉద్యోగులు

# షీ కోడింగ్ వెబాథాన్‌పై అవగాహన

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
అంతర్జాతీయ మహిళలు, బాలికల సైన్స్ దినోత్సవం సందర్భంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐ ఐసి, సి ఎస్ ఐ సహకారంతో గేట్స్ సిఎస్‌సి, ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విభాగం నిర్వహించిన "షీ కోడింగ్ వెబాథాన్" కార్యక్రమం బాలికలలో కొత్త ఆత్మవిశ్వాసం, సాంకేతిక స్ఫూర్తిని రగిలించింది. వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి విద్యార్థినిలు ఈ కంప్యూటర్ కోడింగ్ కాంపిటీషన్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సాంకేతిక రంగంలో ముందంజలో ఉండాలనే వారి దృఢ



సదస్సుకు హాజరైన విద్యార్థులు




విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిన కళాశాల యాజమాన్యం

సంకల్పాన్ని మరింత బలోపేతం చేశారు. "సాంకేతికలో బాలికలను సాధికారపరచడం" అనే అంశం కు అగుణంగా, వేబిథాన్ టెక్ ప్రపంచంలో బాలికల సామర్థ్యాన్ని వెలుగులోకి తెచ్చింది అని నిర్వాహకులు చెప్పారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు కళాశాల యాజమాన్యం నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు కార్యక్రమంలో కరస్పాండెంట్ పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీ వాణి, ఎండి రఘునాథ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, ఏవో ఇంతియాజ్ బాషా, కోఆర్డినేటర్ రజియా మరియు విభాగాధిపతులు పాల్గొన్నారు.

## 15లోగా ఇంటి పన్ను, కుళాయి పన్ను చెల్లించాలి

### డిప్యూటీ ఎంపీటీవో శశికళ..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
యాడికి మండలంలోని 14 పంచాయితీల ప్రజలు ఈనెల 15వ తేదీ లోగా ఇంటి పన్ను, కుళాయి పన్నులు చెల్లించాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ యాడికి మండలంలోని ఆయా గ్రామా పంచాయతీ లోని గ్రామ ప్రజలు



పంచాయితీలకు చెల్లించాల్సిన ఇంటి పన్ను కోలాయి పన్నులు ఈనెల 15లోగా చెల్లించాలని చెల్లించని యెడల అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ప్రధానంగా యాడికి మేజర్ పంచాయితీ పన్ను వసూలు చాలా పెండింగ్లో ఉన్నాయని ప్రజలు పంచాయతీ బిల్ కలెక్టర్ లు వచ్చిన ఎడల వెంటనే బిల్లు చెల్లించాలని వారు కోరారు. కొందరు కొత్త బిల్ కలెక్టర్లు వచ్చినవారికి ప్రజలు బిల్లు కట్టడం లేదని వారికి గుర్తింపు కార్డు ఇచ్చి పంపిస్తామని ప్రజలు గమనించి పంచాయతీ సిబ్బంది వచ్చిన వెంటనే ఇంటి పన్ను కోలాయ పనులు చెల్లించి గ్రామపంచాయతీకు సహకరించాలని ప్రజలకు డిప్యూటీ ఎంపీడీవో శశికళ కోరారు.

# ఆకట్టుకున్న ఆయుష్మాన్ భవ నాటకం

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
నగరంలోని లలితల పరిషత్‌లో మాజీ కార్యదర్శి దివంగత నర్సింమూర్తి 5వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్యదర్శి పద్మజ, రామ్ గోవింద్ సాగర్, విశ్రాంత ఏపీఎస్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నరసింహ



ఆయుష్మాన్ భవ నాటకంలో ఓ దృశ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్యదర్శి పద్మజ

మూర్తి లలిత కళా పరిషత్‌కు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. కళాకారుల ఉన్నతికి ఎంతో దోహదం చేశారన్నారు. అనంతరం ప్రదర్శించిన సాంఘిక నాటకం ఆయుష్మాన్ భవ ఆహుతులను ఆకట్టుకుంది. కుటుంబంలోని బంధాలను బాంధవ్యాలను హృదయాలకు హత్తుకునేలా నటులు ప్రదర్శించారు. నటులు సహజంగా తమ పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో అసలం బాష, లోకేష్, పలువురు కళాకారులు పాల్గొన్నారు.



పోస్టరు ఆవిష్కరిస్తున్న నాయకులు

## మహా శివరాత్రి వేడుకల పోస్టరు ఆవిష్కరణ

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
అనంతపురం నగరం మూడవ రోడ్డులో ఉన్న గొంగడి రామప్ప కళ్యాణ మండపంలో 15వ తేదీ నిర్వహించనున్న మహా శివరాత్రి వేడుకలు పోస్టర్లను అనంత శివారాధన సమితి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రోజు ఉదయం 6 గంటల నుండి సోమవారం రోజు ఉదయం 6 గంటల వరకు వివిధ పూజా కార్యక్రమములు, అభిషేకములు, శివపార్వతులకు కళ్యాణము, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు గొంగడి రామప్ప, ప్రధాన కార్యదర్శి ఉడిపి అనంత పద్మనాభ గొంగడి బుగ్గేష్, జిఎన్ఎస్ శ్రీనివాసులు, ఎన్ భగవాన్ , కె వి ఎస్ చలపతి రెడ్డి, ఎల్ఐసి కే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో 15న మహా శివరాత్రి ఉత్సవం

### కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య..

**పామిడి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 15న తేదీ మహా శివరాత్రి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య గురువారం తెలిపారు. వేకువజామున గణపతి పూజ పుణ్యాహవచనము ఏకవారదశవార రుద్రాభిషేకం అనంతరం స్వామి వారి దర్శనం మధ్యాన్నం మహాన్యాసపూర్వక ఏకాదశవర రుద్రాభిషేకం సాయంత్రం స్వామి వారి ప్రత్యేక అలంకరణ దివ్య దర్శనం రాత్రి శ్రీ ప్రసన్న పార్వతీ భోగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం జరుపబడుతుందని భక్తులు హాజరై స్వాముల వారిని దర్శించుకుని పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ స్వాముల వారి కృపకు పాత్రులవ్వాలని కోరారు





ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేస్తున్న ఆర్టీసీ నాయకులు, కార్మికులు

## గుత్తిలో ఆర్టీసీ కార్మికుల నిరసన

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక చట్టలకు వ్యతిరేకంగా దేశావ్యాప్త సమ్మెకు మద్దతుగా బుధవారం గుత్తిలో ఏపీఎస్ఆర్టీసీ కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక చట్టాల కారణంగా రోజురోజుకు కార్మికులపై పని భారం పెరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే మూడు వేల ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసి పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సీజీ నియామక వెంటనే చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గుత్తిలో ఏఐటీయూసీ నిరసన ప్రదర్శన

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా గుత్తి పట్టణంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం ఆటో డ్రైవర్స్ హామలి వర్కర్లు విద్యుత్ మీటర్ల రీడింగ్ యూనియన్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 4 లేబర్ కోడ్ లు ఉపాధి హామీ చట్టం ఉపాధి హామీ చట్టం రక్షణకై ఉద్యోగ ఉపాధి భద్రత కై రైతులకు పంటలకు మద్దతు ధరల పెంపు,ఎనిమిది గంటల పని విధానం అమలు, 2025 విద్యుత్ సవరణ బిల్లు రద్దు, కనీస వేతనాల పెంపు మతోన్మాద కార్పొరేట్ రాజకీయ కియాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వాత్రిక సమ్మె నిర్వహించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు, పట్టణ నాయకులు రాజు ఏఐటీయూసీ ఆటో నాయకులు ఆర్బి రామంజి సురేష్, నాగార్జున ఏఐటీయూసీ హామాలి యూనియన్ నాయకులు మల్లికార్జున దేవేంద్రప్ప రమణ విద్యుత్ మీటర్ రీడింగ్ నాయకులు రంగస్వామి, మల్లి, చక్రపాణి ,ఉపేంద్ర, సిపిఐ నాయకులు సిపిఐ నాయకులు రమేష్ బాబు, మధుసూదన్ రావు, నరసింహయ్య, వెంకట రాముడు, బాష, డానియల్ తదిరులు పాల్గొన్నారు.



గుత్తిలో నిరసన కార్యక్రమం చేపట్టిన ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు



వాహనాలు తనిఖీ చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్

## వాహనాలు తనిఖీ

**రూ. 52 వేలు చలనా .. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్..**

**తనకల్లు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్, తనకల్లు శివారు ప్రాంతంలోని సివై రెస్టారెంట్ సమీపంలో పలు వాహనాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తనిఖీ చేశారు. సందర్భంగా పలు వాహనాలకు తనిఖీ చేసి 52,000 చలానా రూపంలో విధించి పలు వాహనాలపై కేసు నమోదు చేశారు. స్కూల్ వాహనాలు కచ్చితమైన రికార్డులు కలిగి ఉండాలన్నారు. అలా లేకుంటే చర్యలు తప్పవన్నారు. వాహనం నడిపేటప్పుడు వాహన చోదకుడు వాహనం ఆర్సి డ్రైవింగ్ లైసెన్స్ సీట్ బెల్ట్ ఇన్సూరెన్స్ అన్ని కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని అతివేగం ప్రమాదకరమని మద్యం మత్తులో వాహనం నడపరాదన్నారు .ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తో పాటు ఆయన సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

**తహసీల్దార్ సుబ్బారావు..**

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
మండలంలోని చెరువుల మట్టిని తవ్వి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహసీల్దార్ సుబ్బారావు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువులలోని మట్టిని అక్రమంగా తరలిస్తే వాల్టా చట్టం 2002 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మట్టి అవసరమైన రైతులు నిబంధనలకు లోబడి ఇరిగేషన్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.అలా కాకుండా నిబంధనలను అతిక్రమించి అక్రమంగా తరలించే వారెవరైనా ఉపేక్షించేది లేదన్నారు.





సరఫరా అయినా పంపుసెట్లు మోటార్లు పైప్‌లు

## 29 బోర్ బావులకు మోటారు పంపు సెట్లు సరఫరా

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో చాలా రోజులు గా నీటి సమస్య ఉన్నా గ్రామాల్లో మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు ఎన్నికైన తర్వాత నియోజకవర్గం లో 200 వందల బోర్ బావులను తవ్వించారని అదే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా శాసనసభ్యులు ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రభుత్వం తో మాట్లాడి ఒకే సారి నియోజకవర్గం నికి 29 మోటారు పంపు సెట్లు గురువారం మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఐచర్ వాహనం ద్వారా సరఫరా చేశారు.వచ్చిన పుంపు సెట్లను ఆయా గ్రామాలకు పంపించారు. ఈకార్యక్రమంలో కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప, కన్వీనర్ నాగరాజు, మారుతీ రెడ్డి, శ్రీనాథ్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



మోటార్‌లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

## నేడు హేమావతిలో వేలం పాటలు

**ఎంపీడీవో రామారావు స్వామి ..**

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
అమరాపురం మండలం హేమావతి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆదాయ వనరులు సమకూర్చడానికి వేలం పాట నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ తిప్పే స్వామి మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి ఈరన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఎంపీడీవో రామారావు ఈ. ఓ ఆర్ డి ప్రసాద్ ఆదేశాల మేరకు శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవం సందర్భం గా వారపు సంత, చింత తోపు ఫలాయం, వాహనాల పార్కింగ్ తదితరాల వేలం పాట నిర్విస్తామని వారు తెలిపారు. ఇందులో పాల్గొనేవారు రూ,, 5,000 డిపాజిట్ కట్టి వేలం పాటలో పాల్గొనాలని ఎంపీడీవో రామారావు కోరారు.



# కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా అంగనవాడీ, ఆశా వర్కర్ల ధర్నా

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త కార్మిక చట్టాలకు నిరసనగా గురువారం మండలంలోని అంగనవాడి కార్యకర్తలు ఆశా వర్కర్ ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రాజెక్టు లీడర్ ఉషారాణి వారి నాయకత్వంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ కి సరిపోను నిధులు కేటాయించని కారణంగా 2024 నుండి అంగనవాడిలకు వేతనాలు పెంచలేదని 2027 నుండి లబ్ధిదారుల ఆహారానికి సంబంధించిన నిధులు పెంచలేదని లబ్ధిదారులు లిస్ట్ తగ్గవించడానికి పోషణ ట్రాకర్,ఈ కేవైసీ,ఎఫ్.ఆర్.ఎస్ వంటి యాపులను తెచ్చారని అంగన్వాడీలకు కూడా దీని కారణంగా వేధింపులు పెరుగుతున్నాయని 2022లో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడీలు గ్రాడ్యుటిని చట్టం ప్రకారం అమలు చేయాలని తీర్మానం ఇచ్చిందని నేటికీ దానిని అమలు చేయలేదని మన రాష్ట్రంలో జరిగిన 42 రోజుల మిలీటెడ్ సమ్మె పోరాటాల ఫలితంగా గ్రాడ్ డ్యూటీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తానని జీవో ఇచ్చిన నేటికి దీనికి సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించలేదని ఇటీవల గుజరాత్ హైకోర్టు అంగనవాడి వర్కర్లకి 24 వేల 800 వందల హెల్పర్లకు 20300 ఇవ్వాలని ఇచ్చిన తీర్పును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం రోజుకి 178 రూపాయలు ఇచ్చేవిదంగా నిర్ణయించాలని అలాగే కార్మికులకు రెగ్యులర్ చేయకుండా ఫిక్స్ టర్న్ ఎంప్లాయిమెంట్ తెచ్చారని దీనివలన రాబోయే కాలంలో పర్మనెంట్ అనే మాట ఉండదని పిఎఫ్ ఈఎస్ఐ వంటి సంక్షేమ పథకాలు అమలు కావని పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యం కావాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.అలాగే బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ ను అమలోకి తెచ్చింది విద్యుత్ సవరణ బిల్లును విత్తనాల సవరణ బిల్లును బడ్జెట్ సమావేశంలో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వ రంగం సిద్ధం చేసిందని రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి లేబర్ కోర్టుకు వ్యతిరేకంగా పోరాడాలని పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లి బస్టాండ్ ఆవరణంలో మానవహారం ఏర్పాటు చేసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ కార్యకర్తలు ఇందిరమ్మ, రాజేశ్వరి మంజమ్మ, విజయమ్మ,ఆశ వర్కర్లుతదితరులు పాల్గొన్నారు...




నిరసన ర్యాలీ చేపడుతున్న అంగన్వాడీ కార్యకర్తలు



బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడిన సిఐటియు నాయకులు

# అక్షరాస్యతే సమాజాభివృద్ధికి బలమైన పునాది

**అక్షరాంధ్ర అమలుపై అధికారుల సమీక్ష .. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి..**

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
నల్లమాడ మండలంలోని దొన్నికోట గ్రామంలో కొనసాగుతున్న అక్షరాంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో హాజీవలి గురువారం పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న అక్షరాస్యత తరగతులను సందర్శించి, అభ్యాసకుల చదువు పురోగతి, హాజరు, బోధన విధానాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అక్షరాస్యత వ్యక్తిగత జీవితానికే కాదు కుటుంబ, సమాజ, దేశ అభివృద్ధికి కూడా కీలకమని తెలిపారు. చదువు తెలియడం వల్ల ప్రభుత్వ పథకాలు, హక్కులు, బాధ్యతలపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని అన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులు కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా, దైనందిన జీవితంలో అవసరమైన లెక్కలు, ఆరోగ్యం, శుభ్రత, ఆర్థిక నిర్వహణ వంటి అంశాల్లో కూడా అవగాహన పొందుతారని పేర్కొన్నారు.
డిప్యూటీ ఎంపీడీవో హాజీవలి మాట్లాడుతూ, అక్షరాస్యత పెరిగితే గ్రామాభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, వాలంటీర్లు, సీసీలు సమన్వయంతో పనిచేసి ప్రతి అభ్యాసకుడిని చదువు వైపు ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు అక్షరాస్యులైతే కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా పిల్లల విద్యాపై కూడా మంచి ప్రభావం ఉంటుందని వివరించారు.
అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సామాజిక చైతన్యం కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రతి ఇంటికీ అక్షరాస్యత చేరేలా చర్యలు తీసుకుంటామని, గ్రామాన్ని పూర్తి అక్షరాస్య గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల సిబ్బంది, వీఓఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వాలంటీర్లు, అభ్యాసకులు పాల్గొన్నారు.



అక్షరాంధ్ర ప్రాముఖ్యతను వివరిస్తున్న అధికారులు

# అంగన్వాడీ వర్కర్స్ , హెల్పర్స్ నిరసన ర్యాలీ, మానవహారం

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
అమరాపురంలో అంగన్వాడీ వర్కర్స్ , హెల్పర్స్ , ఆశ వర్కర్లు గురువారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ తరపున ర్యాలీ నిరసన మానవహారం నిర్వహించారు. అమరాపురం బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగమనమ్మ, అనసూయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అంగనవాడి ఆశ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటోందని ఆరోపించారు. సరైన వేతనాలు ఇవ్వక కాలయాపన చేస్తోందన్నారు. పని భారం పెరిగిందని, సరైన జీతభత్యాలు ప్రభుత్వం ప్రకటించక పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. సిఐటియు సభ్యులు యోగానంద మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి ఆశా వర్కర్లను కనీస సౌకర్యాలు ఇవ్వక వారి గ్రాడ్యుటీ, పర్మనెంట్ విధానాలను పాటించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని కనీస వేతనం ఇచ్చేలా చేయాలన్నారు. 8 గంటల పనిదినాన్ని అమలు పరచాలని, ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, రైతుకు గిట్టుబాటు ధర అమలు పరచాలన్నారు.
విద్యుత్ సవరణ బిల్లు, విత్తన సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని, కార్పొరేట్ల ఒత్తిడితో లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చి కార్మికుల రక్తాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారన్నారు. ఒకే వేతనం ఒకే దేశం పేరుతో కనీస వేతనం 178 రూపాయల ప్రకారం వేతనాలు పెరగకపోగా తగ్గాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోక కార్మిక హక్కుల్ని కాలు రాస్తుంటే కార్మికుల ఊరికే ఉండరన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేస్తూ ఉన్న 29 లేబర్ చట్టాలను పునరుద్ధరించాలని, కనీస వేతనం అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, సెక్టర్ లీడర్స్ లక్ష్మీదేవి, బసవని పల్లి సెక్టార్ రామక్క, సరస్వతి , హేమావతి, సెక్టార్ అనసూయమ్మ, త్రివేణి , ఆశ అంగనవాడి హెల్పర్స్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు సభ్యులు యోగానంద




అమరాపురంలో ఆందోళన నిర్వహిస్తున్న అంగన్వాడీ వర్కర్స్, ఆశా వర్కర్లు, హెల్పర్లు





అమరాపురం బస్టాండ్ వద్ద మానవహారం ఏర్పాటుచేసిన అంగన్వాడీ వర్కర్లు ,ఆశ వర్కర్లు, హెల్పర్లు
తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీ వర్కర్లు ,ఆశ వర్కర్లు, హెల్పర్లు



డిజిటల్ ఆర్థిక భద్రతపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు

## అపరిచితులకు బ్యాంక్ వివరాలు ఇవ్వవద్దు

**ఆర్థిక అక్షరాస్యత సదస్సులో నిపుణుల సూచన..**

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు శ్రీ సత్య సాయి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమణకుమార్ ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను గురువారం దంపెట్ల గ్రామంలో మహిళా సంఘ సభ్యులకు డిజిటల్ ఆర్థిక భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు నాగభూషణం, రామకృష్ణ, వీవోఏ లక్ష్మీనారాయణ మహిళలకు పలు కీలక సూచనలు చేశారు.వారు మాట్లాడుతూ, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంక్ ఖాతా ఉన్న ప్రతి వ్యక్తి తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.డిజిటల్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. అలాగే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన పక్షంలో వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ అధికారిక వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మానవహారంగా ఏర్పడి నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

## సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల నిరసన ర్యాలీ

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ మండల కేంద్రలోని బస్టాండ్ ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు గురువారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్) ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నిరసన చేపట్టారు. అనంతరం బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తమ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగనవాడి వర్కర్లు హెల్పర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని పనికి తగ్గ వేతనాలు ఇవ్వక కాలయాపన చేస్తున్నదని అన్నారు. పని భారం పెరిగింది అదేవిధంగా సరైన జీతభత్యాలు ప్రభుత్వం ప్రకటించక పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి 69వ జన్మదిన వేడుకలు

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
అగళి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వర్యులు, సిడబ్ల్యుసి సభ్యులు డా..నీలకంఠాపురం రఘువీరారెడ్డి 69వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రఘువీరా రెడ్డి పేరుతో తయారు చేయించిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుని స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, రఘువీరారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధిహామీ పథకానికి సంబంధించి మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లోకేష్,లేత్ రంగనాథ, ప్రింటింగ్ ప్రెస్ రాజు, చిక్కవన్నప్ప,బి టి వన్నెష్,సోషియల్ మీడియా కన్వీనర్ మధుడి భీమరాజు, నరసింహప్ప,దేవరాజు, తదితరులు పాల్గొన్నారు





కేక్ కట్ చేస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

## రెండు బోర్ బావుల కేబుల్ వైర్లు చోరీ

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
మండలంలోని బిజి హల్లి గ్రామంలో బుధవారం రాత్రి రెండు బోర్ బావులకు చెందిన కేబుల్ వైర్లను చోరీకి గురైనట్లు బాధిత రైతులు వాపోతున్నారు.ఇందిరమ్మ కాలనీలో తాగునీటి బోర్ బావికి అమర్చిన 20 మీటర్లు కేబుల్, దాసప్ప అనే రైతుకు చెందిన ఇరవై మీటర్లు కేబుల్ వైర్ చోరి చేసినట్లు బాధిత రైతులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో బోర్ బావులకు అమర్చిన కేబుల్ వైర్లు చోరీ చేయడమే లక్ష్యంగా పెట్టుకొంటున్నారు.





బోర్ బావులకు అమర్చిన కేబుల్ కట్ చేసిన దృశ్యం



గ్రామ స్వర్ణ సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రభావతి దేవి

# గ్రామ స్వర్ణ సచివాలయం ఆకస్మిక తనిఖీ

**సేవల్లో వేగం, పారదర్శకతకు ప్రాధాన్యం .. ఎంపీడీవో ప్రభావతి దేవి..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామ స్వర్ణ సచివాలయాన్ని ఎంపీడీవో ప్రభావతి దేవి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయ పనితీరు, సేవల అమలు, ఉద్యోగుల హాజరు తదితర అంశాలపై ఆమె సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల రోజువారీ అటెండెన్స్ రికార్డులను పరిశీలించి, విధుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. సందర్శనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ – 4 సర్వే, ఈకేవైసీ, మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్స్, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వంటి కీలక కార్యక్రమాల పురోగతిని ఎంపీడీవో సమీక్షించారు. ఈ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా, నిర్ణీత గడువుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రతి దశలో డేటా ఖచ్చితత్వం, పారదర్శకత, సమర్థత ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె దిశానిర్దేశం చేశారు. అభ్యర్థులకు అందిస్తున్న సేవలు వేగవంతంగా, అవరోధాలు లేకుండా కొనసాగాలనే లక్ష్యంతో పని చేయాలని ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడమే సచివాలయాల ప్రధాన ధ్యేయమని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో, సేవాభావంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ సేవలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. సందర్శన సందర్భంగా కార్యాలయ నిర్వహణ, రికార్డుల సంరక్షణ, ప్రజలతో వ్యవహార విధానం వంటి అంశాలపై కూడా ఎంపీడీవో మార్గదర్శకాలు ఇచ్చారు. సచివాలయం ప్రజలకు నమ్మకమైన సేవా కేంద్రంగా నిలవాలంటే సమయపాలన, సమర్థత, పారదర్శకత కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మణ్, వెల్ఫేర్ అసిస్టెంట్ మహేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ జితేంద్ర, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేస్తున్న టీడీపీ నాయకులు

# ఆపదలో అండగా సీఎం సహాయ నిధి

**లబ్ధిదారుడి ఇంటి ముందే రూ. 58,200 చెక్కు అందజేత..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దకడబూరు గ్రామానికి చెందిన కమ్మరి శరవన్న ఆచారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 58,200 చెక్కును ఆయన లబ్ధిదారుడి ఇంటి వద్ద స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సిఫారసు మేరకు ఈ సహాయం మంజూరైనట్లు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, బలహీన వర్గాల కుటుంబాలకు నిజమైన వరమని, అత్యవసర పరిస్థితుల్లో ఈ నిధి ద్వారా లభించే సహాయం అనేక కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తోందని అన్నారు. "ఆర్థిక ఇబ్బందులతో వైద్యం, ఇతర అత్యవసర అవసరాలు నెరవేర్చలేని పరిస్థితుల్లో సీఎం సహాయ నిధి ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సహాయం చేరేలా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన వివరించారు. ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలకు అవసరమైన సహాయం వేగంగా అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ తలారి మీ సేవ ఆంజనేయులు, టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు వడ్డే పురుషోత్తం, వీరేష్, కటికే మహబూబ్, పెద్ద హనుమంతు, దాసరి శ్రీనివాసులు, చెక్క నడిపి లక్ష్మన్న, కటిక సుభాన్, మాబేలి, భగవంతప్ప తదితరులు పాల్గొన్నారు. చెక్కు అందుకున్న శరవన్న ఆచారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. "ఇబ్బందికర పరిస్థితుల్లో ప్రభుత్వం అందించిన ఈ సహాయం మా కుటుంబానికి ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. మా అవసర సమయానికి అండగా నిలిచిన ప్రభుత్వానికి, సహకరించిన నాయకులకు మా ధన్యవాదాలు," అని తెలిపారు. గ్రామస్థులు కూడా సీఎం సహాయ నిధి ద్వారా పేద కుటుంబాలకు అందుతున్న సాయం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అవసర సమయాల్లో ప్రభుత్వ సహాయం చేరడం అభినందనీయమని పేర్కొన్నారు.

# చెట్టు కొమ్మ మీద పడి మహిళకు తీవ్ర గాయాలు

**రోళ్ల,(తెలుగోడు)ఫిబ్రవరి 12:**
మండలకేంద్రంలోని మడకశిర రోడ్డు లో ఎస్.ఎల్.ఎన్ హోటల్ ముందు భాగాన జనసంచారం ఉన్నచోటా జువ్వి చెట్టు పూర్తిగా ఎండి పోయి నెలలు గడిచిన అధికారులు ఆ చెట్టును తొలగించకపోవడతో ఓ మహిళాకు తలకు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం చోటుచేసుకొంది. అంగన్వాడీ కార్యకర్త జయలక్ష్మి సమ్మె లో పాల్గొని అనంతరం తన భర్తతో కలిసి మధ్యాహ్నం ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళ్లే క్రమంలో ఎండిన కొమ్మ విరిగి ఆమె మీద పడడంతో తలకు బలమైన గాయాలైయాయి. స్థానికులు వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యాచికిత్సల కోసం కర్ణాటక ప్రాంతం తుమకూరు లోని సిద్ధగంగా ఆసుపత్రికి తరలించారు.



గాయపడిన మహిళ

**అధికారులు ఇంతా నిర్లక్ష్యమా ..**
ప్రధాన రహదారి పక్కన జనసంచారం ఉన్నా చోటా జువ్వి చెట్టు ఎండిపోయి నెలలు గడిచిన ఆ ఎండిపోయిన చెట్టు ను తొలగించకపోవడం తో ఓ మహిళా కు గురువారం జరిగిన సంఘటన ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడే పరిస్థితి వచ్చింది.చేతులు కాలాక ఆకులు పట్టుకొన్నట్లు ఉంది అధికారుల పనితీరు. ప్రమాద జరిగాక జేసీబీ సహాయంతో అధికారులు చెట్టు ను తొలగించారు. ముందే ఈ చర్యలు చేపట్టి ఉంటే ఈరోజు ప్రమాదం జరిగేదా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ప్రమాదకరంగా ఉన్న చెట్టు. చెట్టును తొలగిస్తున్న దృశ్యం.



సమ్మె సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాస్తారోకో నిర్వహిస్తున్న వామపక్షాల నేతలు
తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించిన అంగన్వాడీ కార్యకర్తలు

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని బంద్ విజయవంతం

**వామపక్షాల రాస్తారోకో .. కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు ..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం పెద్దకడబూరులో వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. సమ్మెకు మద్దతుగా వామపక్షాల నాయకులు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, హాస్టళ్లు, వ్యాపార సంస్థలు, దుకాణాలను స్వచ్ఛందంగా మూయించారు. సమ్మె సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వామపక్షాల నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ చర్యతో కొంతసేపు రాకపోకలు అంతరాయం కలిగినా, పరిస్థితి శాంతియుతంగానే కొనసాగింది. అనంతరం జరిగిన ఆందోళన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, కేవీపీఎస్ మండల కార్యదర్శి దేవదాసు, సీఐటీయూ మండల కార్యదర్శి ఉప్పర ఈరన్న, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని ఆరోపించారు.



వామపక్షాల ఆందోళనతో స్తంభించిపోయిన ట్రాఫిక్

కార్మిక సంక్షేమం, ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణ అంశాల్లో లేబర్ కోడ్‌లు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించే ఉపాధి హామీ పథకానికి గ్యారంటీ లేకుండా పోతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రయోజనాల విషయంలో రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి అవలంబించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వామపక్ష నాయకులు నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, రెక్కల గిడ్డయ్య, వీరేష్, హుస్సేన్ బాషా, అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న

# కోసిగిలో దేశవ్యాప్త సమ్మె జయప్రదం

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 112 :**
కోసిగిలో సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన దేశవ్యాప్త సమ్మె జయప్రదం అయిందని సిఐటియు నాయకులు తెలిపారు. ముందుగా ఈ సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడి ఆశ వీఆర్ఏ ఆటో బోలోరో వెహికల్ యూనియన్ బిల్డింగ్ వర్కర్స్ సంబంధించిన వందలాది మంది కార్మికులు మరియు రైతులు వ్యవసాయ కూలీలు మార్కండేయ స్వామి దేవాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో లేబర్ కోడ్లను రద్దు చేయాలని వికసిద్భారత్ జిరంజి పథకాన్ని రద్దు చేయాలని ,విత్తన చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని నినాదాలు చేశారు.అంబేద్కర్ సెంటర్ నందు జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు ఏఐటీయూసీ జిల్లా సుదర్శన్ మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

వీఆర్ఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వాహన కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని అసంఘటికారములకు సమగ్ర చట్టం తీసుకురావాలని బిల్డింగ్ కార్మికుల నిధులను ఇతర పథకాలకు మళ్ళించకుండా వారి నిధులు వారి సంక్షేమం కోసమే ఖర్చు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఏఐటీయూసీ నాయకులు రాముడు గోపాల్ రైతు సంఘం నాయకులు వీరేష్ రాజు తాయన్న మల్లికార్జున అంగన్వాడి యూనియన్ నాయకులు లుస్సమ్మ వరలక్ష్మి పద్మ సుజాత ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ వీఆర్ఏ సంఘం నాయకులు రాజు పురుషోత్తం శాంతరాజు మల్లికార్జున వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర బోలోరో యూనియన్ నాయకులు తిమ్మప్ప కిందికేరి వెంకటేష్ షేక్షావలి ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ చిన్నన్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం

**ఐఎఫ్.టియు జిల్లా కార్యదర్శి ఎస్.బాలరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న**

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక ,వ్యవసాయ సంఘాల పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి యు , ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్.టియు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు శ్రమను దోచుకుని కార్పొరేట్లకు దాసోహం చేసేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని ,తక్షణమే వాటిని ప్రజల ఐక్యమత్యంతో ప్రతిఘటించాలని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరణల పేరుతో నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించి, కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని అన్నారు. అంగన్వాడి ,ఆశా, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల



సమ్మెలో పాల్గొన్న నాయకులు

ప్రైవేటీకరణ పెట్టుబడుల ఉపసంహరణలను ఆపాలని ఎద్దేవ చేశారు. అసంఘటిత కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని ,వారికి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగం మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరో పేరును మార్చడం దుర్మార్గమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు బాబు,మునెప్ప, ఎస్.రాజు, మల్లికార్జున, దేవరాజు, నరసన్న, ఆటో కార్మికులు నరసింహులు, విజయ్, మునెయ్య,దుర్గప్ప, ఏఐకేఎంఎస్ నాయకులు హనుమంతు, పెద్దా రెడ్డి, వీరేశ్, జయంరాజు, ఎల్లప్ప పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు



తాడేపల్లిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధినేత జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

# వైసీపీ అధినేత జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


**భవిష్యత్తులో కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
వైసీపీ అధినేత వైయస్. జగన్మోహన్ రెడ్డిని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గురువారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల లోపాలు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యంగా రహదారులు, తాగునీటి సమస్య, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు. అదే విధంగా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తగిన ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని బాలనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. వైసీపీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తల సేవలను గుర్తించి వారికి తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారంపై కూడా ఇరువురి మధ్య సానుకూల చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# యూనిక్ ఐడి కోసం నెలాఖరులోగా పేర్లు నమోదు చేసుకోండి

**వ్యవసాయ అధికారి వరప్రసాద్..**

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 112 :**
కేంద్ర ప్రయోజిత పథకాల అమలులో కీలకమైన యూనిక్ ఐడి పొందేందుకు ఈ నెలాఖరులోగా ప్రతి రైతూ రైతు రిజిస్ట్రీలో పేర్లు నమోదు చేసుకోవాలని కోసిగి మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కోసిగి మండలంలో మొత్తము 11,238 మంది పీఎం కిసాన్ లబ్ధిదారులు ఉండగా వారిలో 8471 మంది లబ్ధిదారులు మాత్రమే రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం జరిగిందని మిగతా 2767 రైతులు అనగా 25శాతం మంది రైతులు ఇంకా రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని తెలిపారు.



రైతు రిజిస్ట్రీలో పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే పిఎం కిసాన్ డబ్బులు జమ చేయడం జరుగుతుందని అలాగే మిగతా కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా రైతు రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి అని తెలిపారు. రైతు రిజిస్ట్రీలో పేర్లు నమోదు చేసుకునేందుకు రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అలాగే అన్ని ప్రభుత్వ పథకాలకు కేంద్ర బిందువుగా ఉన్నటువంటి పంట నమోదు కొరకు రైతులు సహకరించాలని, ఇప్పటిదాకా 65% పంట నమోదు కార్యక్రమం పూర్తయిందని , ఈ రబీ సీజన్ నుండి ఏపీ ఏఐ ఏం ఎస్ 2.0 అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా రైతులు స్వతాగా పంట నమోదు చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మాకు న్యాయం చేయండి

**బాధితులు ఆవేదన**

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :**
ఎమ్మినూరు పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ దగ్గర సమీపంలో ఉన్న దుకాణాల తొలగించడంతో ఉపాధి కోల్పోయామని, తమకు న్యాయం చేయాలని దుకాణ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు పాత్రికేయుల సందేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని కోతుల బావి దగ్గర చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గానికి త్వరలో భారీ పరిశ్రమ

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**
**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ..**

**ఉదయగిరి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ బాబు, పరిశ్రమల శాఖామాత్యులు టి.జి భరత్ సహకారంతో స్థానిక ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కృషి ఫలితంగా,ఉదయగిరి నియోజకవర్గం లోని దుత్తలూరు మండలంలో ఏరో స్పేస్ పరిశ్రమ ఏర్పాటు కాబోతోంది అని తెలిపారు .



నియోజకవర్గం నందు మరో పరిశ్రమ ఏర్పాటుకు కూడా ముమ్మర ప్రయత్నాలు మొదలు పెట్టామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెల్లడించారు. పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే కాకుండా, రైతన్నలకు కూడా ఎంతో మేలు జరగబోతుందని తెలిపారు.



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న కూటమి నేతలు

## రైతులకు యూరియా పంపిణీ

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** మండలంలోని ఉన్సిగాని పల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. యూరియా కొరత లేకుండా సబ్సిడీ ద్వారా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని నేతలు పేర్కొన్నారు. రైతులు యూరియా వాడకంలో తగినంత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, క్లస్టర్,కో క్లస్టర్, ఇంచార్జ్ రామ్మూర్తి, శంకరాచలం, నేతలు మనేష్ నాయుడు, మహేంద్ర నాయుడు ,కృష్ణారెడ్డి, రామలింగం, గోపాల్ రెడ్డి, లోకేష్, కేశవులు, బీరప్ప, నవీన్, గోపి తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న నేతలు

## సీఎం సహాయనిధితో పేదలకు ఆర్థిక భరోసా

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసానిస్తుందని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చెల్దిగానిపల్లి పంచాయతీకి చెందిన మాధవి అనారోగ్య చికిత్సలు అందించుకుంది. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా 3,40,834 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఎందుకు సహకరించిన ముఖ్యమంత్రికి స్థానిక నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప, కడ సభ్యుడు రఘు, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, నాగభూషణం, చలపతి గణేష్, సురేష్, రెడ్డప్ప రెడ్డి ,మురళి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయురాలు హరిత

## ఉపాధ్యాయురాలిపై దాడి ఒంటిపై నగలు చోరీ

**గూడూరు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై కత్తితో దాడిచేసి ఒంటిపై నగలు చోరీ చేసిన సంఘటన నెల్లూరు జిల్లా గూడూరు రూరల్ మండలం కందలి వద్ద కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు హరిత (35) రోజులాగే గూడూరు ప్రాంతం నుండి కందలి పాఠశాలకు టాటా మ్యాజిక్ ఎక్కింది. కందలి ప్రాంతానికి వెళ్లేసరికి వాహనంలో మహిళ ఒక్కటే ఉండడంతో టాటా మ్యాజిక్ డ్రైవర్ వెనుక నుండి వచ్చి ఆమెపై కత్తితో దాడి చేసి మెడలో ఉన్న బంగారు సరుడు, ఇతర ఆభరణాల అపహరించుకుని అమెను అక్కడే వదిలి వెళ్లాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు గూడూరు రూరల్ మండలం చెన్నూరు గ్రామానికి చెందిన కోడివాక వెంకటరమణయ్య (30)ను మూడు గంటల్లో అదుపులో తీసుకున్నారు

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కాఫ్ ర్యాలీ

**జాయింట్ డైరెక్టర్ కే రమేష్ నాయక్..**
**మాజీ జడ్పిటిసి దామా మహేశ్వరరావు,.**
**టెలికామ్ అడ్వైజర్ బోర్డ్ డైరెక్టర్ తాటికొండ అనూష..**

**ఉదయగిరి/ కొండాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** కొండాపురం మండలంలోని కొమ్మి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కాఫ్ ర్యాలీ కార్యక్రమం స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ ఎం మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్ , విశిష్ట అతిథులుగా మాజీ జడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు, టెలికం అడ్వైజరి బోర్డు డైరెక్టర్ తాటికొండ అనూష పాల్గొన్నారు. అనంతరం జిల్లా జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు,టెలికాం అడ్వైజరీ డైరెక్టర్ తాటికొండ అనూష మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కాఫ్ ర్యాలీ కార్యక్రమంలో మహిళా పాడి రైతులు ఉత్సాహంగా పాల్గొని లేత దోడల అందాల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ యొక్క అందాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దాదాపుగా 45 పైచిలుకు పాడి రైతులు ముఖ్యంగా మహిళా రైతులు తమ లేత దూడలను అందంగా అలంకరించుకొని పోటీ లో పాల్గొని పోటీ పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా నింపిందని గుర్తు చేశారు. పాడి రైతులు ముఖ్యంగా దూడలు పెంపకంలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలు అలాగే డి వార్మింగ్ వ్యాక్సిన్ అందించి లేత దూడలను ఆరోగ్యకరంగా పెంచుకోవాలని అన్నారు. లేత దూడలు పశు పోషణలో తీసుకోవాల్సిన అటువంటి మెలకువలు, అందించవలసినటువంటి దాన ,అలాగే ఆరోగ్యకరమైన పశువులు అభివృద్ధి పరచుకోవడానికి తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు రైతులకు సూచించారు. ఈ యొక్క లేత దోడల అందాల పోటీలలో జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్, మాజీ జడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు, టెలికామ్ అడ్వైజరి డైరెక్టర్ తాటికొండ అనూష చేతులు మీదగా ద్రోణాల విజయనిర్మల ఆవు దూడ ఎంతో అందంగా అలంకరించి మొదటి బహుమతిగా బిందె అందజేశారు. రెండో బహుమతి మద్దెల మధు , మూడో బహుమతి ఎద్లూరి రమేష్ కు బిందెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ బహుమతి కింద క్యాన్లు, మినరల్ మిక్చర్ ప్యాకెట్స్, మినరల్ బ్లాక్స్ అందజేశారు. ముందుగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కే రమేష్ నాయక్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం స్థానిక నాయకులు అంబటి సురేంద్ర రైతులు విశిష్టాధితులు మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వర రావు ను, టెలికాం డైరెక్టర్ అనుష ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు డిఎల్డిఏ ఈవో డాక్టర్ శ్రీనివాసరావు, కలిగిరి ఏడి కే సురేష్ బాబు, డి ఎల్ డి ఏ డాక్టర్ రామచంద్ర రెడ్డి, పెద్ద కోడూరు డాక్టర్ లక్ష్మీప్రసాద్ , సిద్ధనకొండూరు డాక్టర్ వీర హరియన్, వి ఎల్ ఓ బి శశికళ, వి ఏ మర్గువ, ఏ హెచ్ అసిస్టెంట్స్ విజయ నరసింహం,ప్రశాంత్ కుమార్, శ్రీనివాసులు, ఖ్యాతి,సంతోష్ కుమార్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



కొమ్మి గ్రామంలో పాడి రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న నేతలు



రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో కొమ్మి గ్రామంలో పర్యటించిన జాయింట్ డైరెక్టర్ కే రమేష్ నాయక్, మాజీ జడ్పిటిసి దామా మహేశ్వరరావు, టెలికామ్ అడ్వైజర్ బోర్డ్ డైరెక్టర్ తాటికొండ అనూష

## ఎల్ఐసిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి

**ఎల్ఐసి కార్యాలయం ముందు ఉద్యోగుల నిరసన..**
**కార్మికు సంఘాల సమ్మెకు సంఘీభావం..**

**రాయదుర్గం /డి హిరేహాల్ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** కేంద్ర ప్రభుత్వానికి వనరుల సమీకరణలో సింహభాగం గా నిలిచిన జీవిత బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానం కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం రాయదుర్గం పట్టణంలోని జీవిత బీమా శాఖ కార్యాలయం ముందు క్లాస్ 3,4 ఉద్యోగుల (ఏ ఐ ఐ ఈ ఏ )తో పాటు జీవిత బీమా ఏజెంట్స్ సంఘాలు (లియాఫీ1964) నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మికుల చేపట్టిన సమ్మెకు సంఘీభావంగా జీవిత బీమా ఉద్యోగుల సంఘాల నాయకులు తమ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక బ్రాంచ్( ఏ ఐ ఐ ఈ ఏ) ఉద్యోగుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు గోపి రావు, కె రవీంద్ర లు మాట్లాడుతూ ఎఫ్ డి ఐ పెంపు వల్ల ప్రభుత్వ రంగ భీమా సంస్థలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 147 కోట్ల భారత ప్రజల నమ్మకాన్ని సొంతం చేసుకున్న ఎల్ఐసి వంటి సంస్థలను బలహీనపరిచే విధానాలను కేంద్ర ప్రభుత్వం పునరాలో చించాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా నడిపించే నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరగడం వలన ఉద్యోగ భద్రత తో పాటు భారతీయుల సొమ్ముకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిలిపివేయాలని నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని, ఐ ఆర్ డి ఏ సంస్థ ప్రైవేటు రంగాల అనుకూలత ధోరణి విరమించుకోవాలని, ఉద్యోగుల సంఘాల పట్ల జీవిత బీమా యజమాన్యం ధోరణి విడనాడాలని, జీవిత బీమా శాఖలో నూతన ఉద్యోగ నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగ సంఘాల నాయకులు కోశాధికారి సత్యనారాయణ రుక్మణరావు వర్షిత చిన్న మల్లేష్ లక్ష్మీనారాయణ విజయకుమార్ కుళ్లాయప్ప రజాక్ ల తోపాటు జీవిత బీమా ఏజెంట్లు సంఘం నాయకులు జి నాగరాజు బ్రహ్మానంద రెడ్డి తిప్పే స్వామి తోపాటు ఏజెంట్లు పాల్గొన్నారు పాల్గొన్నారు.



రాయదుర్గం పట్టణంలోని జీవిత బీమా కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు, జీవిత బీమా ఏజెంట్ల సంఘాల నాయకులు

## రాయదుర్గంలో భారీ ఎత్తున కార్మిక సంఘాల ర్యాలీ

**మూతపడిన కార్యాలయాలు, బ్యాంకులు..**

**రాయదుర్గం /డి హిరేహాల్ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** కార్మిక వర్గం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం రాయదుర్గం పట్టణంలో వామపక్ష నాయకులతోపాటు అనుబంధ సంస్థ వర్గాల ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు భారీగా ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలకు చెందిన కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. పట్టణంలోని ప్రధాన కూడలి వినాయక సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు కమ్యూనిస్టు నాయకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సమ్మె ప్రభావంతో పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలు మూతపడ్డాయి. బ్యాంకు సేవలు నిలిచిపోవడంతో ఖాతాదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే కార్మిక సంఘాల నాయకులు మాత్రం తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగుతుందని నేతలు పేర్కొన్నారు. ర్యాలీలో కార్మికుల చేతుల్లో ఎర్రజెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలలో తీసుకొచ్చిన నాలుగు రకాల లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు.

అలాగే కనీస వేతనాలు పెంచాలని, పాత విధానం పెన్షన్ అమలు చేయాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్మిక సంఘాల డిమాండ్లు నెరవేర్చకపోతే మా పోరాటం మరింత ఉధృతం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు.

కార్మికులు చేపట్టిన భారీ సమ్మెలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రాయదుర్గం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వివిధ వర్గాల వ్యాపారస్తులు ప్రజలు సహకారంతో బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సమ్మెలో సిపిఐ సిపిఎం సిఐటియు అంగన్వాడి శాఖతోపాటు వివిధ శాఖలకు చెందిన కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టిన కార్మిక సంఘాలు




కార్మికుల డిమాండ్ సాధన కోసం రాయదుర్గం పట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్షాలు



రావణ బ్రహ్మ వాహనంపై అధిరోహించిన శివపార్వతులు
కళాకారులకు సన్మానిస్తున్న చైర్మన్ నరేంద్ర చౌదరి

## రావణబ్రహ్మ వాహనంపై సాక్షాత్కరించిన కైలాసనాథులు

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** నగరంలోని ఒకటో రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా భోలా శంకరులు సతీసమేసంగా రావణబ్రహ్మ వాహనంపై ఆశీనులై భక్తులకు సాక్షాత్కరించారు. ఉదయం ఆలయంలో మూలవిరాట్ కు మహాన్యాసలేక రుద్రాభిషేకాలు బిల్వార్చనలు నిర్వహించారు. సాయంత్రం ఆది శంకరుడు పార్వతి దేవి సమేతంగా సువర్ణ బూషిత ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించుకొని రావణబ్రహ్మ వాహనంపై అధిరోహించి పురవీధులలో తిరుగుతూ భక్తులకు కటాక్షించారు. స్వామివారు ఊరేగుతూ ఉంటే భక్తులు హారతులతో నిరాజనం పలికారు. ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ నృత్యాలతో భక్తులను మైమరిపించారు. ఆలయ ఈవో నాగేంద్రుడు, చైర్మన్ నరేంద్ర చౌదరి నృత్య కళాకారులకు సత్కారం చేశారు.



మాట్లాడుతున్న సిపిఐ, ఏఐటీయూ నాయకులు

## నల్లచట్టాల వల్ల ఉద్యోగులకు భద్రత ఉండదు

**సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీర్..**

**కనేకల్ (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూకుమ్మడిగా అవలంబిస్తున్న నల్ల చట్టల వల్ల ఉద్యోగులకు భద్రత ఉండదని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి గౌస్ పీర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునివ్వడంతో అందులో భాగంగా గురువారం సిపిఐ అనుబంధ సంస్థ ఏఐటియుసి కార్మిక సంఘం లు అంబేద్కర్ సర్కిల్ నుండి చిన్నప్పరెడ్డి విగ్రహం సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా గౌస్ పీర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మనదేశంలో నాలుగు నల్ల చట్టాలను తెర పైకి తేవడంతోరైతులకు, కాంట్రాక్ట్,బేసిక్ కార్మికులకు, భద్రతుండదని తెలిపారు. కార్మికుల శ్రమ దోపిడీ పనికి తగ్గ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చే అవకాశాన్ని కోల్పోయేలా చేస్తున్నారన్నారు. కాబట్టి నల్ల చట్టాలు వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ముళ్ల సర్మాస్ వలి, ఎస్ బషీర్ అహమ్మ ద్ ఏఐటియుసి కార్మిక సంఘాల నాయకులు ఇప్పే స్వామి, చంద్ర, హుస్సేన్, బళ్లారి దాదా పీర్, తిప్పేస్వామి, లక్ష్మణ్, నాగరాజు, ఎర్రి స్వామి, ధనుంజయ, నారాయణ, తిమ్మప్ప, జిల్లా కార్మికులు పద్మ,లలితమ్మ, సలీం, శాంతమ్మ, అనితమ్మ, ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.




భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ, ఏఐటియు నాయకులు

## విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు

**రోళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పదవ తరగతి సి,డి గ్రేడ్ విద్యార్థులకు నీలకంఠాపురం లోని బీసీ బాలుర వసతి గృహం నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక శిక్షణ తరగతులను గురువారం ఎం ఇ ఓ శ్రీధర్ పరిశీలించారు. ఐదు మండలాల విద్యార్థులు దాదాపు 100 మంది ప్రత్యేక శిక్షణ తరగతులకు హాజరయ్యారు. బాలికలకు కేజీబీవీ రొళ్ళ లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలి సి డి గ్రేడ్ విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి రాబోవు పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేసారు. ఈ విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. వంట ఏజెన్సీలకు శుచి, శుభ్రతతో వండి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలియజేసారు.



నీలకంఠపురం విద్యార్థులతో ఎంఇఓ శ్రీధర్

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జేసీ ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 12 :** అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ లను గురువారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా జేసీ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్ ఆనంద్ కు శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. అనంతరం తాడిపత్రి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను లిఖిత పూర్వకంగా వినతిపత్రాలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు జేసీ ప్రభాకర్ రెడ్డి అందించారు.



జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను సత్కరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి
జాయింట్ కలెక్టర్ విష చరణ్‌కు వినతిపత్రాలను అందజేస్తున్న జేసీ ప్రభాకర్



పట్టు వస్త్రాలను స్వామి అమ్మవార్లకు సమర్పించేందుకు వస్తున్న దేవదాయ శాఖ మంత్రి ఆనం

## రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పణ

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం..**

శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి . ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు.



పట్టు వస్త్రాలకు ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అర్చక వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి అమ్మవార్లకు సమర్పించారు.. ఈ విశేష కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చక వేద పండితులు పాల్గొన్నారు.



పట్టు వస్త్రాలకు ఆలయ రాజగోపురం వద్ద పూజలు చేస్తున్న అర్చక స్వాములు

## 13 నుండి16 వరకు శ్రీశైలం వెళ్లే వాహనాలకు టోల్‌గేటు మినహాయింపు

***24 గంటలు రాకపోకలకు అనుమతి***
***జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ..***

శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, భక్తులు ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 13, 14, 15, 16 తేదీల్లో టోల్ గేట్ల వద్ద రుసుము మినహాయింపు కల్పించినట్లు ప్రకటించారు. రాత్రివేళల్లో కూడా నిరంతర రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. జంతు సంరక్షణలో భాగంగా అటవీ ప్రాంతంలో వాహనదారులు గంటకు 30 కి.మీ. వేగ పరిమితిని పాటించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి ప్రయాణాల్లో భద్రతా దృష్ట్యా ఒకేసారి పది వాహనాలను కాన్వాయ్ రూపంలో అనుమతించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నడకదారిలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో రెండు, ఐదు లీటర్ల ప్లాస్టిక్ బాటిళ్లకు అనుమతి లేకపోవడంతో అటవీ శాఖ అనుమతి పొంది బుధవారం మధ్యాహ్నం నుండి అర్ధ లీటర్ నీటి బాటిళ్లను తీసుకురావడానికి అనుమతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారుభక్తుల క్యూలైన్లలో తాగునీటి సదుపాయంతో పాటు చిన్నారులకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం ఒక్కరోజే 71 వేల మంది భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా భక్తులు మరింత సౌకర్యవంతంగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు, భద్రతా ఏర్పాట్లకు భక్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్

## కాలువ సామర్థ్యం పెంచక పోతే శిలాఫలకమే!



హంద్రీ-నీవా కాలువ సామర్థ్యం పెంచక పోతే ఆసియా ఖండంలోనే అతి పొడవైన,అత్యంత ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేసే ప్రాజెక్టుగా ఏ విధంగా పేరు గాంచిందో,అదే రీతిలో చరిత్రలో నీళ్లు లేని ప్రాజెక్టుగా మిగిలిపోయి,శిలాఫలకంగా మారిపోతోంది. కృష్ణానది వరద కాలం 40 రోజులలో,రోజుకు ఒక్క టీఎంసీ ప్రకారం నీటిని తోడాలంటే కాలువ సామర్థ్యం 11,500 క్యూసెక్కులకు పెంచాలి.అలా లేని పక్షంలో హంద్రీ-నీవా లక్ష్యం నెరవేరదు.లక్ష్యం నెరవేర నప్పుడు ఆ ప్రాజెక్టు శిలాఫలకమే. హంద్రీ-నీవా లక్ష్యం ప్రారంభంలో6'05,000 ఎకరాల సాగు,30 లక్షల మందికి తాగునీరు. మొదట మల్యాల నుండి కుప్పం,ఆ తరువాత కుప్పం నుండి కళ్యాణి డ్యామ్, అనంతపురం జిల్లాలో జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణ్ దుర్గం,బీటీపీకి, జీడిపల్లి నుండి అప్పర్ పెన్నార్( పేరూరు డ్యామ్) ప్రాజెక్టులు,ఉరవకొండ ప్రాంతంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కు నీటిని మళ్లింపు తదితర పథకాలను అనుసంధానం చేసిన తర్వాత,హంద్రీ-నీవాకు 80 టీఎంసీల నుండి 85 టీఎంసీల నీటి అవసరం ఏర్పడింది. నేడున్న కాలువ సామర్థ్యం కేవలం 2800 క్యూసెక్కులు మాత్రమే,అంటే మూడు రోజులకు ఒక టీఎంసీ నీరు కూడా వచ్చే పరిస్థితి లేదు. కావున హంద్రీ-నీవా లక్ష్యం నెరవేరడం అసాధ్యం.

రాయలసీమలో హంద్రీ-నీవా ప్రవహించే ప్రాంతం అత్యంత కరువు పీడిత ప్రాంతం.ఈ ప్రాంతానికి హంద్రీ-నీవా జీవనాడి, ఈ ప్రాజెక్టు లేకపోతే కర్నూలు, అనంతపురం,కడపచిత్తూరు ఉమ్మడి జిల్లాలలో గల అత్యంత వెనుకబడిన ప్రాంతాలు తీవ్రమైన కరువుకు గురి అయ్యి ఎడారిగా మారిపోతుంది. ఇక్కడి రైతాంగం,ప్రజలు నివసించే పరిస్థితి ఉండదు. కావున విభజన చట్టంలో పొందిపరచినట్లుగా హంద్రీ-నీవా,సామర్థ్యాన్ని పెంచడంతోపాటు,గాలేరు-నగరి ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలి.అందులకు నేడు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో,విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు నిధులు ఇచ్చేటట్టుగా తీర్మానం చేయాలి,రాష్ట్ర బడ్జెట్లో అత్యంత ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి, ప్రాజెక్టు విస్తరణతో పాటు, సామర్థ్యం పెంచి,ఈ ప్రాంతాలను సంరక్షించాలి.

***- కెవి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,***
***వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక, అనంతపురం.***



ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న అర్చక స్వాములు




ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తోడుకొని వస్తున్న ఆలయ అధికారులు

# రావణ వాహన సేవలో శివపార్వతులు

## శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన గురువారం నాడు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారు రావణ వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు . ముందుగా స్వామి అమ్మవార్ల ఆలయాల్లో ఉత్సవాలను పురస్కరించుకొని ఉదయం సాయంకాలం అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అక్కామహాదేవి అలంకరణ మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పలు రకాల పుష్పాలతో నూతన వస్త్రాలతో అలంకరింపజేయించి అలంకరణ పూజను అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. మరొకమారు స్వామి అమ్మవార్ల





ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఉత్సవమూర్తులకు మహా మంగళ హారతులు ఇచ్చి వేద పండితులు వేద మంత్రోచ్ఛరణల నడుమ మంగళ వాయిద్యాల నడుమ విద్యుత్ దీప కాంతులు కళాకారుల విన్యాసాలు చేస్తుండగా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ఆలయ రాజగోపురం గుండా శ్రీశైలం పురవీధుల్లోకి ప్రవేశించింది. ఈ గ్రామోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు శివ స్వాములు అడుగడుగునా స్వామి అమ్మవార్లకు కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. కళాకారుల విన్యాసాల నడుమ కోలాటాలు గురవాయ నృత్యాలు శివనామస్మరణతో శ్రీశైలం పురవీధుల్లో గ్రామోత్సవం ఎంతో వైభవంగా ముందుకు సాగింది. ఈ గ్రామోత్సవంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి దంపతులు ఆలయ అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



గ్రామోత్సవంలో విన్యాసాలు చేస్తున్న కళాకారులతో మంత్రి అనం

# భక్తులకు నిరంతర ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి

## శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో టెలికాం సేవలపై సమీక్ష..

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి..**
**జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ..**

శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, కమ్యూనికేషన్ సేవలు అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులను సూచించారు. గురువారం శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్‌తో కలిసి బిఎస్ఎన్ఎల్ అధికారులు, వివిధ సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులు, ఫైబర్ నెట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సుమారు మూడు లక్షల మంది భక్తులు శ్రీశైలానికి రానున్న నేపథ్యంలో, ఫోన్ కాల్స్ మరియు ఇంటర్నెట్ వినియోగం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, భక్తులకు ఎటువంటి సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, క్యూలైన్లు, దేవస్థానం పరిసరాలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి మార్గాలలో సిగ్నల్ ఫ్రీక్వెన్సీని పెంచి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు నెట్ కనెక్షన్లను సమర్థవంతంగా నిర్వహించడఎలాంటి కాల్ డ్రాప్స్, నెట్‌వర్క్ జామ్ సమస్యలు లేకుండా 24 గంటల మానిటరింగ్ వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యం దృష్ట్యా సేవలలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ఏ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని టెలికాం సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ స్పష్టం చేసారు.
జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్: మాట్లాడుతూ, అత్యవసర సేవలు, పోలీస్ కంట్రోల్ రూమ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యల సమన్వయం కోసం నిరంతర కమ్యూనికేషన్ అత్యంత కీలకమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనస్పందించేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో దేవస్థానం అధికారులు, టెలికాం విభాగ సిబ్బంది, ఫైబర్ నెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



టెలికాం అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్

# పాతాళ గంగ వద్ద ఏర్పాట్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ రాజకుమారి ..

శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగాపాతాళగంగ వద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా పరిశీలించారు. స్నాన ఘట్టాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్ల పరిశుభ్రత, రన్నింగ్ వాటర్ అందుబాటు వంటి అంశాలను స్వయంగా తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన దుస్తులు మార్చుకునే గదులను పరిశీలించారు గజ ఈతగాళ్లు (లైఫ్ గార్డులు) ఎంతమంది విధుల్లో ఉన్నారు, వారు నిరంతరం అందుబాటులో ఉన్నారా అనే అంశాలపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన చర్యలకు సిద్ధంగా ఉంచాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



పాతాళ గంగ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి



పాతాళ గంగ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి



మాట్లాడుతున్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్

## వైఎస్సార్సీపి బలోపేతానికి కృషి

**మండల అబ్జర్వర్ శ్రీరాములు..**
**రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్. .**

అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల అబ్జర్వర్ శ్రీరాములు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, ఎంపీపీ ఈరన్న, పేర్కొన్నారు. మండల పరిధిలో వలస గ్రామంలో గురువారం సర్పంచ్ జితేంద్ర నాగవేణి అధ్యక్షతన ప్రారంభమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్సిపి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. గ్రామాలలో ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలని వారు తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న మోసాలు ప్రజలకు వివరించాలని తెలిపారు.2029 సంవత్సరం లో వైయస్ .జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరూ పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్, పంచాయతీ కన్వీనర్ నాగేంద్రప్ప, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



మాట్లాడుతున్న సర్పంచ్ జితేంద్ర నాగవేణి

## ఇంచార్జ్ తహసీల్దార్ చంద్రశేఖర్‌కు సన్మానం

రోళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
రోళ్ల ఇంచార్జ్ తహసీల్దార్‌గా చంద్రశేఖర్‌ను గురువారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. రెవిన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వారికి తెలియజేసారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, నారాయణ, బూత్ ఇంచార్జ్ నాగరాజు, నాయకులు హులికుంట నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు నరసింహమూర్తి, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ చంద్రశేఖర్‌ను సన్మానించిన టిడిపి నాయకులు

## శ్రీ వెంకటేశ్వర దేవస్థానం అభివృద్ధికి రూ. లక్ష విరాళం

కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
కౌతాళం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నిర్మాణం కోసం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కలిసి సహకారం అందించాలని అడిగిన వెంటనే కౌతాళం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ శ్రీ దేశాయ్ ప్రహ్లద ఆచారి, ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి , వై సీతారామరెడ్డి సహకారంతో వెంటనే జిల్లా ఉపాధ్యక్షులు వైఎస్ఆర్సిపి కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి వెంటనే స్పందించి లక్ష రూపాయలు విరాళంగా అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి రాఘవేంద్ర రెడ్డి , ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య, మాజీ హై స్కూల్ చైర్మన్ వడ్డే రాము, మండల నాయకులు పాల్ రెడ్డి పాల్గొన్నారు.

## మట్కా ఆడుతున్న వ్యక్తి అరెస్టు

***రూ. 6150 నగదు స్వాధీనం***

ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 12 :
మండల పరిధిలో మట్కా ఆడుతున్న షేక్ సత్తార్‌ని అరెస్టు చేసి అతని వద్ద నుండి 6,150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నగేష్ బాబు పేర్కొన్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.






# యువతరానికి కనెక్ట్ అయ్యే హుషారు పిట్టలు

టాలీవుడ్ యువ నటులు అన్ను, వాసవి గణెళిషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సురేష్ ఫిలింస్ విడుదల చేస్తుండగా. ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ ద్వారా ఈ సినిమా గురించి తెలిసిందని, సినిమా చూడగానే ఇది నేటి యువతరానికి బాగా కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ మూవీ అనిపించిందని ప్రశంసించారు. చిత్రంలోని నటీనటులందరూ అద్భుతంగా నటించారని, ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 16 ఏళ్ల కష్టానికి ప్రతిఫలంగా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉందన్నారు. తన నిజజీవితంలో చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా, యువతతో పాటు తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక బాధ్యతాయుతమైన కథను వినోదాత్మక శైలిలో రూపొందించానని తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థ ద్వారా సినిమా విడుదల కావడం తన అదృష్టమని పేర్కొన్నారు.నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా చూసినప్పుడు తనకు షాకింగ్‌గా అనిపించిందని, ప్రథమార్థం యూత్‌ఫుల్‌గా ఉంటూనే ద్వితీయార్థంలో ఎంతో మెచ్యూర్డ్ కంటెంట్ ఉంటుందని చెప్పారు. కంటెంట్ నచ్చడం వల్లే సురేష్ బాబు ఈ సినిమాను సపోర్ట్ చేస్తున్నారని, ఇది అందరిలో బాధ్యతను పెంచే చిత్రమని తెలిపారు.హీరో అన్ను తాను మాసినపల్లి రవి పాత్రలో కనిపిస్తానని చెప్పగా, హీరోయిన్ వాసవి గణెళిషన్ తన తొలి చిత్రంలోని పాత్ర అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు చిన్ని చరణ్ మాట్లాడుతూ, ఈ సినిమా తనను మాస్ కమర్షియల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఏడేళ్ల అనుభవంతో, కథపై నమ్మకంతో ఈ సినిమాను నిజాయితీగా నిర్మించామని, యువతకు మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. అన్ను, వాసవి గణెళిషన్‌తో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి చరణ్-అర్జున్ సంగీతాన్ని అందించారు.

# అప్పలసూరిగా జగపతిబాబు



ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు 'అప్పల సూరి' అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి 'పెద్ది' కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ - జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే 'రంగస్థలం' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ 'పెద్ది'లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, 'పెద్ది' కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.

# విజయ్ దేవరకొండ పెళ్లి

టాలీవుడ్ మోస్ట్ క్రేజీ నటులుగా పేరు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్తలు గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వీరి పెళ్లి వీడియో స్ట్రీమింగ్ హక్కుల కోసం ఒక ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ సంస్థ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఈ ఆఫర్‌ను విజయ్ దేవరకొండ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. గతంలో నయనతార ? విఘ్నేష్ శివన్ వివాహ వీడియో స్ట్రీమింగ్ విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలు, డాక్యుమెంటరీ విడుదల కావడానికి పట్టిన సమయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ జంట అప్రమత్తమైనట్లు కనిపిస్తోంది. అలాగే తన వ్యక్తిగత జీవితంలోని అత్యంత ముఖ్యమైన వేడుకను వ్యాపారం చేయడం విజయ్‌కి ఇష్టం లేదని, అందుకే ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా అంగీకరించలేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. తమ పెళ్లిని కేవలం కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య అత్యంత ప్రైవేట్‌గా జరుపుకోవాలని వారు భావిస్తున్నట్లు తెలుస్తుంది. తాజా సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ప్రారంభ మయ్యాయని నెట్టింట కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది అక్టోబర్‌లోనే వీరిద్దరికీ నిశ్చితార్థం పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, ఈ జంట మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఏదేమైనా, తమ అభిమాన నటీనటులు ఒకటవుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





# సుహాస్ వైవిధ్యంగా హే భగవాన్

వైవిధ్యమైన కథలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సుహాస్, తాజాగా 'హే భగవాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సీనియర్ నటుడు నరేష్ తన కుటుంబ వ్యాపారాన్ని రహస్యంగా నిర్వహిస్తుంటారు. ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే నిబంధన ఉంటుంది. అయితే తన తండ్రి వ్యాపారాన్ని సుహాస్ టేకోవర్ చేద్దామనుకుంటాడు. ఈ క్రమంలో ఎదురయ్యే సంఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తర్వాత సుహాస్ మరియు శివానీ నాగారం మరోసారి జోడీ కట్టడం ఈ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు గోపీ అచ్చర ఈ చిత్రాన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించడమే కాకుండా, ÷-లకైమాక్స్‌లో ఒక మంచి ఎమోషనల్ టచ్ కూడా ఉంటుందని తెలిపారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ నిర్మించగా, బన్నీ వాస్ మరియు వంశీ నందిపాటి సంయుక్తంగా విడుదల చేస్తున్నారు.

# వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్

స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా 'విశ్వనాథన్ అండ్ సన్స్'చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్థంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.